REGD. NO. 40 A. విడి ప్రతి 13 నయాపైసలు 12-7-57 శుక్రవారం

జమీన్‌రైతు

సంపుటి 29 ❙ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❙ సంచిక 28

*** కాంగ్రెస్ హైకమాండు చేర్చుకొనుటకు సమ్మతించకపోయినా ***

సవరణద్వారా తిరుగుబాటుదార్లకు ప్రవేశం

ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ నియమావళి సవరణ జరిగింది. ముఖ్యమైన సవరణలివి.

(1) ఇకముందు ఐక్యకాంగ్రెస్ శాసనసభ పార్టీ అనిగాక, శాసనసభ కాంగ్రెస్ పార్టీ అని పేరుమార్చబడింది.

(2) కాంగ్రెస్ టిక్కెట్టుమీద ఎన్నిక గాకపోయినా, కాంగ్రెస్ కార్యక్రమాన్ని అంగీకరిస్తూ సంతకంపెడితే ఎవరైనా పార్టీలో చేర్చుకోబడెదరు.

(3) ప్రస్తుత నాయకుడే యీ శాసనసభ కాలపరిమితి పూర్తిఅయ్యేవరకు నాయకుడుగా వుంటాడు.

ఇవిగాక సభ్యులు కర్తవ్యాలు మున్నగు అనేక విషయాలకు సంబంధించిన చిన్నచిన్న సవరణలుగూడా వున్నవి. వీటిలో ముఖ్యమైనవి శాసనసభ జరిగేటప్పుడు నాయకుని అనుమతి లేనిదే ఏ సభ్యుడుగూడా హైదరాబాదు వదలి పోగూడదనేది.

1955 ఎన్నికలలో కాంగ్రెస్-కృషికార్ లోక్‌పార్టీ-ప్రజాపార్టీలు కలసి ఐక్యంగా పోట్లాని, ఎన్నికలనంతరం, ఒప్పందం ప్రకారం, ఐక్యకాంగ్రెస్ శాసనసభ పార్టీగా ఏర్పడింది. కాని కృషికార్ లోక్‌పార్టీ మాత్రం కాంగ్రెస్‌లో విలీనమైపోయింది. ప్రజాపార్టీమాత్రం 8 మంది సభ్యులతో నేటికి ప్రత్యేకంగానే వుంటున్నది. ఎన్నిక సమయపు ఒప్పందానికి విరుద్ధంగాకపోయినా; మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో (తెలంగాణా శాసనసభ ఎన్నికలలోగూడా) ప్రజాపార్టీ కాంగ్రెస్‌ను ఎదిరించడం, కమ్యూనిస్టులకు మించిన విధంగా కాంగ్రెస్‌మీద దుమ్మెత్తిపోయడం, చూచేవారికి చాల రోతగా కనుపించింది. ప్రజాపార్టీ ఆనాడు ఆపని చేయకుంటే ఎంతో బాగుండేది. కర్నూలులో తమకుండిన మంత్రిత్వం, హైదరాబాదుకు వెళ్లేటప్పటికి మాయంగావడం ప్రజాపార్టీ ఆగ్రహానికి కారణం. కాని తమది ప్రత్యేకపార్టీ అనుకున్నపుడు, కార్యక్రమం వేరనుకున్నపుడు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వ ఎన్నికలో తామంతా ఎటూకాకుండా వుండివుంటే, మంత్రివర్గంలో ప్రజాపార్టీ ప్రాతినిధ్యానికి భంగంలేకుండా వుండివుండేదేమో! ప్రజాపార్టీ సభ్యులు రెండుగా చీలడమే, వారి బలహీనతైనది.

ప్రస్తుత సవరణ ప్రకారం శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో పాత ఐక్య కాంగ్రెస్ సభ్యులందరూ వుంటారనే నిబంధన వున్నది కాబట్టి, యీ సవరణను ప్రజాపార్టీవారు తమను పార్టీనుండి తొలగించడానికి పన్నిన పన్నాగంగా ఎంచవలసిన అవసరంలేదు. 1955 ఎన్నికలలో కాంగ్రెస్‌కు అఖండబలం కలిగినా, ప్రజాపార్టీని — వారంతటవారు తొలగిపోతేతప్ప — యీ ఐయిదేళ్ళు కలుపుకపోవలసిన నైతికబాధ్యత కాంగ్రెస్‌మీద వుంటుంది. తనపైవున్న యీ బాధ్యతను ఆంధ్రకాంగ్రెస్ సక్రమంగా నిర్వర్తిస్తుందనే భావిస్తాము.

ప్రజాపార్టీవారుగూడా శాసనసభలో తమసంఖ్యను, రాష్ట్రంలో తమబలాన్ని గుర్తించి, కాంగ్రెస్‌లో విలీనంకావడం సబబుగా వుంటుందని సూచిస్తున్నాము.

★

రెండవ సవరణప్రకారం కాంగ్రెస్ తిరుగుబాటుదార్లందరికీ పార్టీలో ప్రవేశించే అవకాశంకలుగుతుంది. దీనికొరకు సంజీవరెడ్డి వర్గంవారు ఎంతకాలంగానో కృషిచేస్తున్నారు. ఢిల్లీనాయకులతో యీ విషయం ప్రస్తావించినపుడు వారు యీ తిరుగుబాటుదార్లను చేర్చుకొనుటకు అంగీకరించలేదని విన్నాము. మనరాష్ట్రంలోనేగాక ఏరాష్ట్రంలోగూడా, ఇలాంటివారిని చేర్చుకొనుటకు హైకమాండు సమ్మతించలేదు. ఇప్పటికే కాంగ్రెస్‌లో దిగజారిపోయిన క్రమశిక్షణ, ఇలాంటివారిని చేర్చుకోడంవల్ల, మెండలే లేకుండా పోతుందనేది అగ్రనాయకులభయం. అది సహేతుకంకూడా. మామూలు పరిస్థితుల్లో అయితే కొంత ఆలోచించవచ్చును గాని, కాంగ్రెస్ చావు బ్రతుకుల పోరాటంలో చిక్కుకున్న విషమసమయంలో ద్రోహంచేసిన వారిని చేర్చుకోడంవల్ల సంస్థకు అది తీరని అపకారంకాగలదు. ప్రత్యేక సమస్యగా దీనికి అగ్రనాయకుల ఆమోదం లభించలేదు కాబట్టే, నిబంధనావళి సవరణద్వారా దానిని సాధించిన సంజీవరెడ్డి వర్గంవారి నేర్పు మెచ్చుకోదగింది. క్రొత్తగా ప్రవేశించే యీ తిరుగుబాటుదార్ల సంఖ్య ఎంతో, అందులో ఎందరెందరు ఏ ఏ ముఠాలకు చెందవచ్చునో, యీ సవరణ ఏ ముఠాకు లాభదాయకమో తెలియదుగాని, యీపద్ధతిని మాత్రం మేము సమర్థించలేకున్నాము.

★

మూడవ సవరణ సముచితంగానే వున్నది. ఒక దఫానాయకుడుగా ఎన్నికైన వ్యక్తికి, కొంత స్థిమితం దొరకకుంటే, ఏమీ చేయడం సాధ్యపడదు. తరచుగా నాయకులు మారడం పరిపాలనకు తీరనిదెబ్బ. అందువల్ల ఎన్నికైన నాయకుడు ఆ శాసనసభ కాలపరిమితి వరకు వుండడం అవసరంగానే వుంటుంది. అంతగా అత్యధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని నాయకుడు కోల్పోయినప్పుడు, అవిశ్వాస తీర్మానం వుండనేవున్నదికదా!

★

గోపాలరెడ్డిగారు రాజీనామా యిస్తారా? అని ప్రశ్న వేసింది ఒక తెలుగు దినపత్రిక. వారు రాజీనామా యిస్తారని సందేహపడుటకు ఆ పత్రిక సూచించిన కారణమిది:. బడ్జెటులోటును పూడ్చుకొనుటకు, క్రొత్తపన్నులు విధించుటలో; వారివారి శాఖలకు సంబంధించి పన్నులు విధించవద్దని అందరు మంత్రులు వ్యతిరేకించారు. గోపాలరెడ్డిగారు ఏకాకులయ్యారు. యిదీ ఆ పత్రిక చూపిన కారణం. కాని బడ్జెట్‌చర్చకు గోపాలరెడ్డిగారిచ్చిన సమాధానాన్నిబట్టి, రాజీనామా ధోరణి వారిలో వున్నట్టు కనుపించదు. క్రొత్తపన్నుల ప్రతిపాదనలుగూడా వారి ఆలోచనలో వున్నట్టు వారి వుపన్యాసం తెల్పుతున్నది. పన్నులువిధించి పెద్దపేరు తెచ్చుకొనుటకైనా నెనదీయరుగాని, బడ్జెటును లోటుగాపెట్టి పరిష్కరించలేక తప్పుకోడం గోపాలరెడ్డిగారు చేయరనిమా అభిప్రాయం.

ఇదంతా సరేగాని లోటు బడ్జెటుంటే తనకు నమ్మకంలేదని, మనలోటు ఒక లెక్కలోనిదిగాదని, ప్రజల సౌకర్యాలంటే ఖర్చుకు ముందువెనుకలు చూడనని ఆంధ్రశాసనంలో ఆమూలనుండి యీ మూలవరకు వుపన్యాసాలిచ్చిన సంజీవరెడ్డిగారు యీనాడు నోరు మెదపరేం?

★

సంజీవరెడ్డి వర్గంమీద లచ్చన్న శాసనసభలో తీవ్రంగా విరుచుకపడ్డారు. పరిపాలనలో వీరు చూపుతున్న ముఠాతత్వం కాంగ్రెస్ పతనానికి దారితీస్తున్నదని హెచ్చరించారు. సంస్థకు సంబంధించిన యిలాంటి విమర్శలు శాసనసభలోగాకుండా, పార్టీసమావేశంలో చేస్తే సముచితంగా వుంటుంది.

‘యావద్భారత కర్షకోద్యమ విధాత’
ఆచార్య రంగా కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన



భారత రైతోద్యమ పిత ఆచార్య రంగా కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవము యీరోజు (12 తేది) విజయవాడలో బ్రహ్మాండగా జరుగుతున్నది. కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారు. ప్రపంచ రైతుసంఘ కార్యదర్శి జార్జి డిమిట్రోవ్ ఈ వుత్సవానికిగా బల్గేరియానుండివచ్చి పాల్గొంటున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపనేగాక, రైతుసేవకులు రంగాజీని అపూర్వంగాసన్మానిస్తున్నారు. రంగాగారి జీవిత చిత్రాల సంపుటిని వారికి బహూకరిస్తున్నారు. ‘కల్పవల్లి’ పద్యకావ్యాన్ని, ‘నవభారత సందర్శనం’ అను మరొక పుస్తకాన్ని రంగాగారికి అంకితమిస్తున్నారు.

మూడు దశాబ్దాలనుండి ఆంధ్రరైతాంగాన్ని అవ్యాజంగా సేవిస్తున్న మహానాయకుని గౌరవించి, రైతులోకం తన్ను తానే గౌరవించుకుంటున్నది. ఇది రైతోద్యమానికి అపూర్వ సత్కారం. ఆంధ్రరైతాంగానికి యిది పర్వదినం. ద్విగుణీకృతంగా ప్రజాసేవ జేయుటకు రంగాజీకి భగవంతుడు దీర్ఘాయురారోగ్యములు ప్రసాదించుగాక. ఈ మహత్కార్యాన్ని గావిస్తున్న కార్యకర్తలను మేము అభినందిస్తున్నాము.



శ్రీరామ పట్టాభిషేక భంగము

కాలచక్రము తిరిగెను. సూర్యోదయమయ్యెను. రామాభిషేకమునకు సుముహూర్త మాసన్నమగుచుండెను. వసిష్ఠమహర్షి స్వీయ శిష్యగణము సరయూనదిలో వేదోక్తముగా స్నానమాచరించి సువర్ణకలశములలో పవిత్రాభిషేకజలములను గొని రాజభవనమును సమీపించిరి. రాజవీధులన్నియు దివ్యముగా అలంకరింపబడి జనాకీర్ణమై యుండెను. పట్టాభిషేకమునకై సుగంధద్రవ్యములు, నవధాన్యములు, తేనె, పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పేలాలు, దర్భలు, పుష్పములు మఱియు పెనిమండ్రుకన్యలు, ఏనుగులు గుఱ్ఱములు పూన్చిన రథములు, కత్తి, విల్లు, శ్వేతచ్ఛత్రము, వింజామరలు, ఎత్తు మూపురముగల తెల్లనియెద్దు, మేటి పంచకల్యాణి గుఱ్ఱము, పులిచర్మముతోనున్న సింహాసనము మొదలు గాగల శాస్త్రబద్ధమైన వస్తువులు, మంగళ తూర్యాదుల మేళతాళములతో నూరేగుచు రాజభవనమున కేతెంచెను. ఇవన్నియు గాంచిన ప్రజల కోలాహలమునకు మేర లేదు.

వసిష్ఠమహర్షి రాజప్రసాదము సింహద్వారముకడ నున్న మహామంత్రి సుమంత్రుని గాంచి “మంత్రి సత్తమా! నీవు వేగిరము పోయి రామాభిషేక సుముహూర్తము ఆసన్నమగుచున్నదనియు, సర్వము సిద్ధము చేయబడినదనియు, సమస్తజనులు కుతూహలముగా వేచియున్నారనియు మహారాజునకు నివేదింపుము” అని పలికెను. సుమంత్రుడు వెంటనే కైకేయి అంతఃపురములోనికి జొచ్చి శయనాగారము బహిర్ద్వారముకడ నిలిచి, మహారాజు దురవస్థను ఎఱుంగనివాడై రాజును స్తోత్రము చేయుచు, సంప్రభాతమును మేలుకొలుపుచు, “ఓ ధరణీపాలా! చంద్రోదయ సమయమున సముద్రుడు ఉప్పొంగునట్లు తా మీ శుభసమయమున సంతోషాతిశయముతో లేచి మమ్ము సంతోషపఱుపుడు. దేవేంద్రుని సారథి మాతలి మేలుకొలుపులతో దేవతల ఱేడు మేల్కాంచునట్లు ఈ మీ సారథి మేలుకొలుపులతో మేల్కాంచుడు. ప్రభూ! సూర్యుడు భూదేవిని మేల్కొలుపునట్లు నేను మిమ్ము మేలుకొలుపుచున్నాను. రాజా! తమకు సూర్యచంద్రులు, ఇంద్రాగ్ని వరుణులు, కుబేరులు, పార్వతీ పరమేశ్వరులు మేలు చేయుదురుగాక! పెద్దలు, రాజులు, ప్రజాప్రతినిధులు, జనపద ముఖ్యులు, మీ దర్శనము కొఱకు వేచియున్నారు. రాత్రి దేవత నిష్క్రమించినది. ఉదయము జరుగవలసిన పనులకు తమరు అనుజ్ఞ నొసంగుడు. ఓ రాజాధిరాజా! మేల్కాంచుడు, వసిష్ఠాదిమునులు వేచియున్నారు.” అని పరిపరి విధముల స్తోత్రము చేసెను.

అంత నా మహారాజు భావపూరితమైన సుమంత్రుని మాటలువిని మఱింత దుఃఖము పొంగిపొర్లుచుండగా నిర్వీర్యుడై నోటమాట రాక అట్లే పడియుండెను. తరుణోపాయ మెఱిగిన తరుణియైన కైకేయి కడుధైర్యముతో, “ఓ సుమంత్రా! మహారాజు రాత్రి యంతయు రామపట్టాభిషేకమును గూర్చియే కలవరించుచు జాగరణము చేసినారు. ఇప్పుడు మంచినిద్రలో నున్నారు. నీవు వేగిరముపోయి శ్రీరాము నిచ్చటికి తోడ్కొనిరావలయును. ఇది మహారాజాజ్ఞగా దలంపుడు.” అని పలికెను. కైకేయిమాటలు విని సుమంత్రుడు ఎట్టి అనుమానము లేదనితలంచి, రాముడు పట్టాభిషేకము కొఱకే పిలువనంపబడు చుండెనని తలంచి రామభవనమునకు బయలు దేరెను.

సుమంత్రుడు శ్రీరాముని యంతఃపురమునకేగెను. శ్రీరాముడు సీతాదేవి సర్వాలంకారభూషితులై పట్టాభిషేకమునకు సిద్ధమగుచుండిరి. రామచంద్రుడు కుబేరునికి సాటివాడై కోటిశాస్త్రులపగిది వెలుగొందుచు సువర్ణతల్పముపై గూర్చుండియుండెను. ప్రక్కనే సీతాదేవి వింజామరలతో విసరుచుండెను. సుమంత్రుడు అంతరంగిక సేవకుడుగాన రాముని యేకాంతగృహమును ప్రవేశించి శ్రీరామునికి పాదాభివందనము గావించి కుశల సమాచారము లరసి “రఘునందనా! తండ్రిగారు దేవేరియగు కైకేయిదేవి అంతఃపురమున నున్నారు. వారిరువురు తమ్ము వెంటనే చూడగోరుచున్నారు.” అని చెప్పెను. శ్రీరాముడు వెంటనే బయలుదేరెను. బయట ప్రజలకోలాహలము మిన్ను ముట్టుచుండెను. పట్టాభిషేకమునకు జరుగుచున్న యాలస్యమును గుఱించి ప్రజలలో గుసగుసలు బయలుదేరెను. ఏది యెట్లున్నను సుముహూర్తమునకు శుభకార్యము నెఱవేఱగలదని యెదురుచూచుచుండిరి. రాజవీధులన్నియు శోభాయమానముగా అలంకరింపబడిఅద్భుతసౌందర్యముతో నుట్టిపడుచుండెను. సుముహూర్తకాలము సమీపించుకొలంది, యచ్చట మూగిన ప్రజాసమూహములు పెంపొందుచున్న జాప్యమునుగూర్చి వితర్కించుచు, “బహుశః పట్టాభిషేకము జరుగుటకు ముందు ఆచరింపవలసిన శాస్త్రపద్ధతు లెందుకాబోలు” అని తలపోయుచుండిరి. రాజాంతఃపురములలో జరుగుచున్న దుష్టాలోచనలను, పట్టాభిషేకమునకు సంభవింప నున్న భంగపాటును ప్రజలు ఏమాత్రము నూహించుట లేదుకదా!

సుమంత్రుడు శ్రీరాముని రథమును అతిప్రయాసతో ప్రజాసమూహములనుండి మార్గము చేసికొని కైకేయి అంతఃపురమునకు తోడ్కొనిపోయెను. శ్రీరాముడు అంతఃపురములోనికి జొచ్చి శయనాగారమున ప్రవేశించెను. కళావిహీనమైన మోముతో దీనుడైయున్న మహారాజును గాంచి శ్రీరాముడు వినమ్రుడై, తండ్రికి పాదాభివందనము గావించిన తరువాత పినతల్లికి సాష్టాంగ నమస్కారము చేసెను. దశరథమహారాజు రామునిజూచి “రామా!” అని హీనమైన కంఠముతో పిలిచి కన్నీరు మున్నీరై కారుచుండగా కండ్లు తెఱువలేక రాముని ముఖమును నేరుగా చూడలేకపోయెను. నోటమాటరాకపోయెను. మహారాజు దురవస్థను చూచి శ్రీరాముడు ఆశ్చర్యచకితుడయ్యెను. ఇంతవఱకు తన తండ్రి ఈవిధముగా దురపిల్లుటనుగాని, భయవిహ్వలుడై యుండుటనుగాని, దుఃఖభారముతో క్రుంగిపోవుటనుగాని యతడు చూచి యుండలేదు. ఇప్పు డతడు విషసర్పమును త్రొక్కినవానివలె తండ్రిని చూచి కంపించిపోయెను.

శ్రీరాముడు అపరిమితమగు దిగులుచెందెను. తనతండ్రి దుఃస్థితికి కారణ మరయలేక కల్లోలపడెను. తన్ను చూచినవెంటనే ప్రీతిపూర్వకముగా పలుకరించి, అభినందించెడివాడు ఎట్టి దారుణకోపముతో నున్నను ప్రసన్నుడయ్యెడువాడు. నేడేలనో చూచిన వెంటనే దుఃఖసముద్రములో మునిగిపోయెను! రాముడు చింతించుచు ఈ సంఘటనకు కారణమును ఊహింపజాలక కైకేయివైపు తిరిగి “తల్లీ! ఇదంతయు నా కగమ్యగోచరముగా నున్నది. నే నేమైనను అపరాధము చేసితినా? నాతండ్రి ఏల ఇంత కోపముగానున్నారు? నన్ను చూచినచో తీయగా పలుకరించెడి వారే! వారిని దేహవ్యాధిగాని లేక మనోవ్యథగాని బాధించుటలేదుకదా? ఎవరైనను తండ్రిగారిని కష్టనిష్ఠురములాడిరా? భరతశత్రుఘ్నులు, వారెల్లలు ఎట్టి అమంగళమును చేయలేదు కదా? నాతండ్రికి నాపై కోపముకల్గిన నే నొక్కక్షణమైనను బ్రతుకజాలను. మానవులకు తండ్రి ప్రత్యక్షదైవము. నా తండ్రికి సంభవించిన విపత్తేమి? కలవరపాటునకు కారణమేమి? నేను ఆతురతతో అడుగుచున్నాను. నిజముచెప్పుము.” అని వేడుకొనెను.

అంత జంకు కొంకులేని కైకేయి “రామా! ఎవరిపైనను రాజునకాగ్రహములేదు. ఎట్టి దిగులులేదు; అనారోగ్యములేదు. వారి మనంబున నొక కోరిక యున్నది. దానిని నీతో స్వయముగా చెప్పుటకు వెఱచియున్నారు. అది నీకు అప్రియమై నీమనస్సును నొప్పించును గాన నీతో పలుకలేకున్నారు. అందులకు మౌనముదాల్చి యున్నారు. పూర్వ మొకప్పుడు మీ తండ్రి నన్ను మెచ్చుకొని రెండువరముల నిచ్చెదనని వాగ్దానముచేసి యున్నారు. నేడు అవి చెల్లించుటకు ఇష్టపడక నిరాకరించుచున్నారు. అది తగినపనియేనా? ముందు వాగ్దత్తముచేసి మఱల నిరాకరించుట రాజునకు బుద్ధిహీనము గదా! నాయనా! సత్యమే ధర్మముకదా? మహారాజు సత్యమార్గము తప్పకుండా రక్షించుభారము నీపైనున్నది. తన ప్రమాణమును స్వయముగా నీతో చెప్పుటకు భయపడి భంగముచేయ జూచుచున్నారు. అది న్యాయ్యమేనా? మహారాజు చెప్పబోవునది, నీకు కష్టమునుకలిగించునది యైనను, సుఖమును కలిగించెడిదైనను శిరసావహించెదనని నీవు వారికి ప్రమాణముచేసిన వారి మనసు కుదుటబడును. అంతయు నీచేతులలోనున్నది. వారి ప్రమాణమును సఫలము చేసెదనని నీవు శపథముచేసిన వారికోరికను నేనుచెప్పెదను” అని నేర్పుగా నిర్వచించెను.

శ్రీరాముడు మనంబున మిక్కిలి చింతించి పినతల్లినిగాంచి “అయ్యయో! ఎంతఘోరము! నన్నుగూర్చి మీరింతగా అనుమానింపదగునా? నా తండ్రిగారి దుఃఖమునకు నేనే కారణమా? అట్లైన నన్నుగుఱించి మీ రేమాత్రము అనుమానపడవలదు. తల్లీ! నాయనగారు నన్ను అగ్నిలో దూకుమనినను దూకెదను. విషము త్రాగుమనినను త్రాగెదను. సముద్రములో పడుమనినను మునిగెదను. దశరథమహారాజు నాకుతండ్రి; గురువు; చక్రవర్తి; నా క్షేమమును కోరెడి ఆప్తుడు. వారిమాట నేను తప్పక శిరసావహింపవలసినదే. తల్లీ! నేనిదే ప్రమాణము చేయుచున్నాను. నా తండ్రికోరికను నేను తప్పక నెఱవేర్చెదను. అది ఎట్టిదైనను నాకు లక్ష్యములేదు. నా శక్తికిమించినది కాదేని నేను తండ్రికోరికను తప్పక తీర్చెదను. ఇదియే నా శపథము” అని గంభీరముగా పలికెను.

నిష్కపటమైన శ్రీరాముని మాటలాలించి కైకేయి కఠినోక్తులతో “రామా! నీమాటలు నీకు తగినట్లున్నవి. తండ్రిమాట జవదాటకుండుటయే కుమారుల ధర్మము. సరియే చెప్పెదను వినుము. తొల్లి దేవాసురయుద్ధమున మీ తండ్రి మిక్కిలి గాయపడి మూర్ఛనొందిరి. అట్టితరుణమున నేను వారిని కాపాడి శైత్యోపచారములు గావించి రక్షింపగా నాయనన్ను మెచ్చుకొని కృతజ్ఞుడై నాకు రెండువరములొసంగిరి. అప్పుడు నేను వరములను నోరక వారియొద్ద నిక్షేపముగా నుంచితిని. ఇప్పుడు అవి చెల్లింపుమని అడిగితిని. అందు ఒకటి

—తరువ 10-వ పేజీలో

అందానికి ఆధారం తలవెంట్రుకలే!

* * * *

తలస్నానానికిన్నీ - ఎల్లప్పుడు తలకు పెట్టుకొనుటవల్లను - తలనొప్పి - కండ్లలో నీరు కారుట - వెంట్రుకలు రాలుట ఆగిపోవును. దీని సువాసనకు మనసు రంజిల్లును. మంచి నిద్ర పట్టును. దృష్టిమాంద్యము పోవును. వెంట్రుకలు పొడవగును. మంచి గుణము కలిగినదని యెంతో కాలముగా ప్రఖ్యాతిచెందినది.



హిమగిరి తైలం

కావలసినవారు:- ఆర్యఫార్మసీ - ట్రంకురోడ్డు - నెల్లూరు.
వి. సుబ్బారావు - కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు - నెల్లూరు.

వార్తలు ★ వ్యాఖ్యలు

ఇక తిన్నట్టే!

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలతో దక్షిణ ఆహారమండలం ఏర్పాటుకు దాదాపు అన్ని రాష్ట్రాలు సమ్మతించినట్లుంది. ఈ వార్త రైతులకు, యింకా ఎక్కువగా వ్యాపారస్తులకు సంతోషదాయకంగా వుంటుంది — కాని బియ్యం వినియోగదార్లను మాత్రం కృంగదీస్తుంది. రైతుకు గిట్టుబాటైన ధర రావడం అధికోత్పత్తి దృష్ట్యా అవసరమే గాని, ఆ ధర విపరీతమైన లాభాలతో కూడినదిగా వినియోగదార్లను శోషపెట్టేదిగా వుంటే సమర్థించలేము. ఈ దక్షిణమండలం వల్ల, కేరళలాంటి లోటు రాష్ట్రాలు చేరి వున్నందువల్ల ఆంధ్రలో ధరలు పెరగక తప్పదు. అయితే వ్యాపారస్తులు కోరినట్లు అన్ని రాష్ట్రాలకు ఎగుమతి అనుమతించకుండడం కొంత మెరుగు. ప్రభుత్వం రైతుకు, వినియోగదారుకుకూడా నష్టంలేకుండా కనిష్ట గరిష్ట ధరలు నిర్ణయించడం బాగుంటుంది. లేకుంటే మధ్యతరగతివారు యిక తిండితిన్నట్టే!

*

భావే సూచన

ఆచార్య వినోబా శాసనసభ్యులకు, మంత్రులకు వయఃపరిమితి నిర్ణయించడం బాగుంటుందని సూచిస్తున్నారు. ఇది సముచితమైన సూచనే. దీనికంటేముందు వీరికి అర్హతలను నిర్ణయించడంగూడా అవసరంగా వుంటుందేమో! ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిపాలకులయ్యే వ్యక్తులకు కనీస విద్యార్హతలైనా లేకుంటే, ఆ లోపం వుండనే వుంటుంది; ఆనష్టం దేశము, ప్రజలు భరించక తప్పదు. కోటానుకోట్ల ప్రజల భవిష్యత్తుకు భద్రతవహించే వీరికి ఆ మాత్రం అర్హత వుండితీరవలసిందే. శరీరదార్ఢ్యం సడలినా, చూపులేకపోయినా, తల కంపిస్తున్నా, చేతులు వణకుతుండినా అధికారాన్ని అంటిపెట్టుకుని వుండాలనేవారు లేకపోలేదు. వయస్సుమీరినా పటుత్వంతగ్గని ఏకొందరినో మినహాయించినా, వినోబాజీ సూచించినట్లు, వయఃపరిమితి నిర్ణయించడం పరిపాలనా సామర్థ్యందృష్ట్యా అవసరంగావుంటుంది.

*

డాంగే విరాళం

ప్రభుత్వం కమ్యూనిస్టులదైనంత మాత్రాన, ప్రజలందరూ కమ్యూనిస్టులౌతారా? అవుతారనుకునేట్లువుంది మన కామ్రేడులు! కేరళ అంటే ప్రస్తుతం భారత కమ్యూనిస్టులకు మాస్కో [illegible]. ఇదివరలో ప్రతి విషయానికి మాస్కోవైపు చూచేవారు; ప్రస్తుతం తిరువనంతపురం కేసి ఎదురు చూస్తున్నట్లుంది. లేకుంటే లోక్సభ జాతీయ కార్మిక సంఘంవారు భారత కార్మికుల కొరకు ఒక సంచార దంతవైద్యశాలనిస్తే, దానిని, డాంగే, కేరళకు బహూకరించాడు. కేరళకంటే కార్మికుల సంఖ్య అధికంగా వుండే ప్రాంతాలు దేశంలో ఎన్నో వుండగా, కేరళకే యివ్వడంలో వారి ప్రాముఖ్యదృష్టి బహిర్గతమవుతుంది. తమపాలన క్రింద వున్నారు కాబట్టి కేరళ కార్మికులే నిజమైన కార్మికులని వీరి భావమేమో! చదలుబట్టిన వీరి మనస్తత్వానికి యిదొక తార్కాణం!!

*

సిన్హా అస్తమయం

ఇరవయ్యేళ్ళు అవిచ్ఛిన్నంగా బీహారు ఆర్థిక మంత్రిత్వాన్ని నెఱపిన డాక్టర్ అనుగ్రహ నారాయణసిన్హా కాలధర్మం చెందారు. వారి వయస్సు 71 సంవత్సరాలు. మనదేశ సరాసరి ఆయువు పరిమాణాన్నిబట్టి డాక్టర్ సిన్హా నిండు జీవితాన్నే గడిపారని చెప్పవలసి వుంటుంది. ఎన్ని విభేదాలున్నా 1937 నుండి వేరుబడని జంట బీహారు ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా, డాక్టరు అనుగ్రహ నారాయణ సిన్హా. నాయకత్వ ఎన్నికలలో హోరాహోరీగా పోట్లాడుకున్నా, యీ డాక్టర్ల ద్వయం ఒకరికొకరు దూరంకాలేదు. హృదయాలు కలవకపోయినా, చేతులుకలిపి పనిచేయగలిగారు. విభేదాలున్నా రెండు దశాబ్దాలు పోటీలేకుండా గడిపి, చివరిదశలో పోటీచేసి ఓడిపోవడ మొక్కటే అనుగ్రహనారాయణసిన్హా రాజకీయ జీవితంలో వెలితైన విషయం. ఏమైనా కాంగ్రెస్ ఒక వయోవృద్ధుని, దేశం ఒక వుత్తమ సేవకుని కోల్పోయింది.

- శాసనసభ్యులకు, మంత్రులకు వయఃపరిమితి నిర్ణయించాలంటారు వినోబా. అర్హతలు నిర్ణయించడంగూడా అవసరంగదా?
- ధాన్యంధర రైతుకు గిట్టుబాటుగా, వినియోగదారుకు భారంగాకుండా వుండునట్లు నిర్ణయించడం బాగుంటుంది.
- కేరళరాష్ట్రంలోనివారుమాత్రమే కార్మికులా? కమ్యూనిస్టుల చెదలుబట్టిన మనస్తత్వానికి డాంగే బహుమతి ఒక నిదర్శనం.
- ఒకసారి నిరాకరించబడిన మరణశిక్ష రద్దు విజ్ఞప్తిని, రాష్ట్రప్రభుత్వం మారినంతమాత్రాన, అంగీకరించడం సత్సాంప్రదాయమా?
- పాదుపు వుద్యమం పైనుండి క్రిందివరకు అధికారయుతంగా సాగాలెగాని, చెదపుగా ఒకరిద్దరు పాటిస్తే ప్రయోజనముండదు.

*

కాశ్మీరు సమస్య

భారత, పాకిస్థాన ప్రధానమంత్రులు కామన్వెల్తుసభకు హాజరైన సందర్భములో, కాశ్మీరు సమస్యవిషయంలో బ్రిటిషు ప్రధాన మంత్రి మాక్మిలన్ ఒక సమాధాన పరిష్కార మార్గాన్ని సాధించినట్లు పత్రికలవార్తలు తెల్పుతున్నవి. ప్రస్తుతం కాశ్మీరులో యెవరి ఆధీనంలోవున్న భూభాగం ఆ దేశానికి చెందునట్లు యిరువురు ప్రధానులు అంగీకరించారనేది ఆ వార్తల సారాంశం. ఇది యదార్థమని గాని, కాదనిగాని యెవరూ ప్రకటనచేయలేదు. భారత — పాకిస్థానుల మధ్యవున్న ప్రధాన విభేదసమస్య కాశ్మీరు. కోట్లకొలది భారత దేశ ధనాన్ని, మన నాయకుల శక్తిని దిగమ్రింగిన సమస్య యిది. పాకిస్థాన్ కేటి వైఖరి బట్టి, యుద్ధంతప్ప, దీని పరిష్కారానికి అన్యమార్గం కనుపించదు. యుద్ధానికి తలపడతం నెహ్రూ ప్రవృత్తికే విరుద్ధం. అలాంటప్పుడు యీ సమస్య రావణకాష్ఠంలాగా ఎప్పుడూ వుండవలసిందేనా? లేక ఏదో ఒక విధంగా సామరస్యమార్గంలో పరిష్కరించుకోవడమా? ఆలోచించదగిన అంశాలు. ఆ [illegible], అలా

— తరువ 9వ పేజీలో

పన్నులులేని గోపాలరెడ్డిగారిబడ్జెటు

ఈ నెల 3 తేది ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శాసన సభలో 1957 — 58 సంవత్సరానికి బడ్జెట్ ను ప్రతిపాదించారు. దీనిని ఆంధ్రప్రదేశ్ తొలి బడ్జెట్ యనవలెను. ఇంతకుముందు నాలుగు నెలలకు మాత్రమే పరిమితమైన తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టబడింది. కాని మున్నోటి ఆంధ్రలతో సర్కారు, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలతో చేరిన సమగ్రాంధ్ర దేశపు ఆర్థిక వ్యవస్థను వివరించే సమగ్రమైన, ప్రప్రథమ బడ్జెట్ గా దీనిని పరిగణించవలసియుంది. బహుభాషాకోవిదులైన ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మధురమైన తెలుగులో, సరస ధోరణిలో మధ్యమధ్య గాలిబ్ మొదలైన మహాకవుల పద్యాలను వుదహరిస్తూ, భావనాశక్తి ప్రపూరితమైన ప్రసంగం గావించడం గమనార్హమైన విషయం.

ఈసారి ఆంధ్రబడ్జెట్ కూడ లోటుబడ్జెటే. 1957 —58 సంవత్సర ప్రభుత్వ ఆదాయాలను పరిశీలిస్తే, అందులో 5 కోట్ల 48 లక్షలలోటు కలదని తేలింది. కొంతకాలంగా మన ప్రభుత్వం యుద్ధగ్రస్త ఆర్థిక విధానం చేబట్టిన కారణంగా, మనదేశంలో లోటుబడ్జెటులు సర్వసాధారణమై పోయినందున, మన రాష్ట్ర లోటు బడ్జెట్ నుగురించి అంతగా ఆశ్చర్యపడవలసిన, ఆందోళన చెందవలసిన పరిస్థితిలేదు.

కాని అట్లని లోటుబడ్జెట్ లతో నే కాలం వెళ్ళబుచ్చడం ఆరోగ్యకరమైన విషయం కాదు. భారతప్రధాని యిటీవల లోటు బడ్జెటుల నివారణ జరగాలని వుద్ఘాటించియున్నారు కూడ. ప్రధాని ఆదేశంమేరకు కొన్ని రాష్ట్రాలలో బడ్జెట్ లోటులను భర్తీ చేయుటకు ప్రయత్నాలు జరిగినవి. ఆంధ్రప్రదేశ్ లోకూడ యీ విషయమై శ్రద్ధతీసుకో వలసియుంది. ఆర్థికమంత్రిగారుకూడ తన ప్రసంగంలో యీ విషయమై ప్రస్తావించారు. కాని సాంప్రదాయ విరుద్ధంగా మన ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, యీ లోటును భర్తీ చేయడానికి ఏ విధమైన ప్రతిపాదనలను చేయలేదు; ఆ బాధ్యతను శాసనసభ్యులకే వదలిపెట్టారు. అయితే సెటిల్మెంటు హెచ్చింపు, వాణిజ్యపంటలపై పన్నువిధింపు, వ్యవసాయ ఆదాయాలపై క్రమానుగత ప్రాతిపదికమీద సర్‌చార్జి వేసే విషయము ప్రభుత్వ ఆలోచనలోవున్నట్లుమాత్రం ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో ధ్వనింపజేశారు. అమ్మకంపన్ను, ధాన్యంకొనుగోలు పన్నుల వంటివాటిలో జరుగుచున్న పన్నుల ఎగవేతను, (లీకేజిని) అరికట్టవలసిన అవసరాన్ని వుద్ఘాటించారు.

రాష్ట్ర ఆర్థికస్థితి

1957—58 లో

1. రెవెన్యూ ఆదాయం	53 కోట్ల	14 లక్షలు	
2. రెవెన్యూ ఖర్చు	58 ,,	62 ,,	
3. రెవెన్యూ లోటు	5 ,,	48 ,,	
4. పెట్టుబడి ఖర్చు	25 ,,	4 ,,	
5. ప్రభుత్వఋణం (ముగింపు)	165 ,,	48 ,,	
6. నగదు నిలువ (ముగింపు)	13 ,,	61 ,,	

ఆదాయం వివరాలు

1957—58 లో

1. పన్నులద్వారా లభించే ఆదాయం	18 కోట్ల	67 లక్షలు
2. విద్యుచ్ఛక్తి పథకాలు	1 ,,	76 ,,
3. కేంద్రంనుండి గ్రాంట్లు	2 ,,	88 ,,
4. ఇతర పద్దులు	8 ,,	91 ,,
మొత్తం	32 కోట్ల	22 లక్షలు

1953—54 సం॥ నాటికంటే, 1957—58

— తరువ 12-వ పేజీలో



పన్నులులేని బడ్జెటును ప్రప్రథమంగా ప్రతిపాదించిన ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

పెండ్లికట్నం రూ. 30 లు

వంశోద్ధారకులైన స్వర్గీయ పెనుబల్లి బలరామారెడ్డిగారి పుత్రికయున్నూ, శ్రీ పెనుబల్లి వీరారెడ్డిగారి సోదరియున్నూ ఐన ఆయుష్మతి కాపల్యాదేవిగారికిని -

చిత్తూరు న్యాయవాది, మాజీ పబ్లిసిటీ ప్రాసిక్యూటరు శ్రీ పెరుంబాడి వారా యణారెడ్డిగారి పుత్రుడు ఆయుష్మాన్ విశ్వానందారెడ్డి, బి. యస్‌సి—బి. యి; అసిస్టెంటు యింజనీయరు, సైదాపేట, కర్నూలు గారికిని -

30—6—57 తేది నెల్లూరు రాజాగారి హైస్కూల్లో జరిగిన వివాహసందర్భమున శ్రీ పెనుబల్లి వీరారెడ్డిగారు జమిఖైర్లుపు రూ. 30/- లు కానుకగా ఇచ్చి సహాయపడినందుకు వారికి మా కృతజ్ఞతా పూర్వక వందనములు.

దయామయుడగు పరమేశ్వరుడు నూత్న వధూవరులను రక్షించుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధికారి.

జమీన్‌రైతు

హేవళంబి ఆషాఢ బహుళ పాడ్యమి
21 ఆషాఢం 1879 (12—7—1957)

జిల్లాబోర్డులు అవసరమా?

—

జిల్లాబోర్డులుండవలెనా? అవసరంలేదా? అనేప్రశ్న నేడు ప్రధానంగా చర్చించ బడుతున్నది.

ఉమ్మడి మద్రాసురాష్ట్రంలోనేజిల్లాబోర్డులు ప్రత్యేకాధికారుల్నికిందకు పోయినవి. ఈ ఆయిదేళ్లనుంచి ప్రతిసంవత్సరం ప్రత్యేకాధికారుల గడువును పొడిగిస్తూ, ఎన్నికలు జరుపకుండా వాయిదావేస్తూ, పస్తుస్నారు. వాయిదావేయడాన్ని శాసనసభ అంగీకరించాలకాబట్టి, యీ సమస్య రెండుమూడు పార్లు చర్చించబడి, మంత్రుల శాశ్వతిక హామీలతో గడువు పొడిగింపబడుతూ, కాలం గడచిపోతున్నది. గతపర్యాయం పొడిగించిన గడువు ఆక్టోబరుతో అయిపోతుంది కాబట్టి, తిరుగా యీ సమస్య శాసనసభ్యుల ముందుకొచ్చింది. కాంగ్రెస్ శాసనసభ్యులలో అధికసంఖ్యాకులు అసలు జిల్లాబోర్డులనే రద్దుచేయమని చెలిబుచ్చినందున, నాయకులకు యిది సమ్మతకరం కానందున, పునఃపరిశీలనకు పత్యేంతోజాలం గడువివ్వబడింది. అప్పుడు ఏ నిర్ణయం జరుగుతుందో చెప్పలేము.

జిల్లాబోర్డుల ఆవశ్యకము, ప్రయోజనము పరాయి ప్రభుత్వంలో వుండివుండేమోగాని, యిప్పుడేమి కనుపించదు. స్వతంత్రింగా వ్యవహరించే అధికారాలులేక, ఆర్థికవసతులులేక, కేవలం ప్రభుత్వ విరాళాలమీద ఆధారపడి జీవించవలసిన దుస్థితిలోవున్న యీ జిల్లాబోర్డులు, అధికారాన్ని వాంఛించేకొందరిని సంతృప్తిపరుచుటకు తప్ప ప్రజలకేమాత్రిం వుపకరించవు. ఉపాధ్యాయులకు, వుద్యోగబృందానికి మూడు జీతాలను మాసాలంగూడా వేతనాలు యిచ్చు జిల్లాబోర్డులు, అవి ఎన్నికలద్వారా ప్రజాస్వరింపబడితే, సభ్యుల బత్తాలకిందనైన మిత్తాలు ఖర్చుకాబడి దివాలా తీయక తప్పదు.

అదీగాక, ప్రజలకు సన్నిహితంగా పరిపాలన జరుగుతూ, కొందరికి పరిపాలనానుభవం కల్గించగలవని ఆశింపబడిన యీ జిల్లాబోర్డులు పక్షరాజకీయాలకు, స్వార్థపరియోజనాలకు నిలయంగా తయారైనవి. దీనివల్ల కక్షలుపెరగడం, పరిపాలన దెబ్బతినడం తప్ప మరొక పరియోజనం కన్పించలేదు. పంచాయితీలకే విస్తృతాధికారాలనిచ్చి, సరైన ఆదాయమిప్పించే, వాటివల్ల ప్రజలకు ఎక్కువ లాభమంటుంటేగాని, జీవంలేని జిల్లాబోర్డులు శుద్దదండుగ.

కావున జిల్లాబోర్డులను రద్దుజేసి, ప్రభుత్వశాఖలలో విలీనం గావించడం వుత్తమంగా వుంటుంది. ప్రభుత్వోద్యోగులు మొదటరకంగా, స్థానికసంస్థల వుద్యోగులు మరొకరకంగా చూడబడుతున్న నేటి పాడుపద్ధతికి స్వస్తి జరుగుతుంది. వెంటనే ప్రభుత్వశాఖలలో విలీనం గావింపడం సాధ్యపడకుంటే, యిప్పటివలెనే ప్రత్యేకాధికార్ల పాలనం కొనసాగించవచ్చును. అంతేగాని నేటి దేశ ఆర్థికదుస్థితిలో ప్రయోజనంలేని యీ జిల్లాబోర్డు ఎన్నికలు వగైరాలమీద లక్షలకు లక్షలు వెచ్చించడం సమర్థించరాని విషయంగా వుంటుంది. కాబట్టి శాసనసభ్యులు, పాలకులు దీర్ఘంగా ఆలోచించి, నిర్ణయించి, జిల్లాబోర్డుల రద్దుకై తీర్మానింతురని కోరుతున్నాను.

—

★ రష్యాలో అధికారం కొరకు పోరాటం ★

★★★★★★★★★★★★★★★

ఎదురుదిగిన మాలటోవ్ మొహాను పతనంగావించాడు కృశ్చేవ్

గత సంవత్సరం కృశ్చేవ్‌వర్గం రష్యా 20-వ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో స్టాలిన్ దుశ్చర్యలను తెగడివేసినాడట, రష్యాలో పరిస్థితులు కుదుట పడతవనీ, వియంత్రృత్వాధికారం పదలి ప్రజాస్వామ్యంవైపు పెంగుతారనీ, వ్యక్తిస్వేచ్ఛ అవకాశం యిస్తారనీ, మొత్తానికి కమ్యూనిజం కొంతే మెరుగయి, ఆకర్షణీయమౌతుందని అందరూ ఆసపడ్డారు. కాని అటుతర్వాత జరిగిన పోల్నాడ్ (పోలెండు), హంగరీ సంఘటనల తర్వాత ఆ విశ్వాసం పదలిపోయింది. ఈ వారంలో రష్యాలో జరిగిన పీరిపీత (పర్జ్) — మొలటోవ్, మాలెంకోవ్, కగనోవిచ్, షెపిలోవ్, పాబురోవ్ ప్రభృత సోవియట్ అగ్రనాయకుల బర్తరఫ్ తర్వాత, కమ్యూనిజంలో ప్రజాస్వామ్యం, స్థిరత్వం, సంస్కృతి, మానవత్వం వుండబాలవనే విషయం మరీ మరీ దృఢపడిపోయింది.

అధికార పదవులనుండి, ఐశ్వర్యాయత స్థానాలనుండి కమ్యూనిస్టు నాయకులను తొలగ్రోసి చంపివేయడం రష్యాలో సర్వసామాన్యమైనవిషయం. ఇక యీబర్తరఫ్ ఏపాటిది? ఇది స్టాలిన్ నేర్పిన, అనుసరించిన విధానం. అంతేకాదు కమ్యూనిజం—మార్క్సిజం — లెనినిజం ముఖ్యలక్షణం, దానివునికే ప్రాతిపదిక. ఆలాంటప్పుడు నిన్నమొన్న జరిగిన బర్తరఫ్‌ను గురించి అంతగా ఆశ్చర్య పడవలసిన పనిలేదు. ఆదేదో పాలసీలో వచ్చిన విభేదాలు మాత్రంకావు. అధికారం కోసం ముఠాల తగవులాటే యీ బర్తరఫ్‌కు కారణమనే విషయం తేటతెల్లమైంది.

సోవియట్ ప్రభుత్వ స్వీయరచిత మొదట్లో, నియంతృత్వాధికారం పెరపుతూ మార్క్సిస్టు ప్రబోధంతో, శ్రామిక నియంతృత్వాన్ని రష్యా ప్రజలంగీకరించవచ్చునని

వచ్చేవారంనుండి

చదవండి:

స్టాలిన్ నిజస్వరూపం

రష్యానియంత స్టాలిన్ నిజస్వరూపాన్నిగూర్చి, కృశ్చేవ్ ఉపన్యాసం ఆధారంగా, శ్రీ గండికోట వెంకటేశ్వర్లుగారి వ్యాసాలు వచ్చేవారంనుండి 'జమీన్‌రైతు'లో వరుసగా చదవండి. ప్రపంచ కమ్యూనిజానికి మూలపీఠంగా పేరొందిన స్టాలిన్ ఎంత నీచాతినీచంగా ప్రవర్తించిందీ, ఎంత రాక్షసత్వంగా పాలించిందీ యిందులో కన్నులకు కట్టినట్లు వర్ణితమౌతుంది.

—సం. జ. రై.

స్టాలిన్ తన హయాంలో తన శత్రువర్గాన్ని పూర్తిగా ఏరిపారవేశాడని దంభాలు కొట్టినా, స్టాలిన్ లేనించి యుంధగడే, అతని చావుకు అయిదునెలలు ముందు మాత్రమే రష్యాలో రాజకీయాధికారం కోసం ముఠా పోరాటం వుండవేవున్నది. అది 1952 లో జరిగిన 19 వ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో వెల్లడైంది. మాలెంకోవ్‌ను తన వారసుణ్ణిగా జేయాలనే ప్రభుత్వ స్టాలిన్‌కు వుండినది. అందుకు అనుగాజే, కాను, ఆరిస్టోవ్, బ్రెజెన్నెవ్, ఇగ్నటోవ్, మాలెంకోవ్, మైఖయిలోవ్, పెయోవ్, పాసోమరెంకో, సుస్లావ్, కృశ్చేవ్‌లతో పార్టీసెక్రిటేరియట్‌ను స్టాలిన్ ఏర్పరచాడు. కాని స్టాలిన్ మరణానంతరం కొన్ని మార్పులు రాకతెప్పించికాదు. మాలెంకోవ్ సోవియట్ ప్రధాని అయినప్పటికి, పార్టీలో తన పాశిబల్యాన్ని పెరపుగోలేకపోయాడు. పార్టీ కార్యదర్శిత్వాన్ని కృశ్చేవ్‌కు అప్పగించవలసి వచ్చింది. తర్వాత ఏవ్యక్తి నియంతృత్వాధికారం రష్యాలో లేకుండాపోయింది. స్టాలిన్ స్థానాన్ని మాలెంకోవ్ ఆక్రమించలేకపోయాడు. గ్రూపు పరిపాలన ఆవశ్యకతవచ్చింది.

మంత్రిమండలిలోని — మాలెంకోవ్ (ప్రధాని), బెరియా (కేంద్రియవ్యవహారాలు), బుల్గానిన్ (దేశరక్షణ), కగనోవిచ్ (ఆర్థికశాఖ) అయిమండి, వీరితోపాటు పార్టీ ప్రెసీడియంలోవున్న కృశ్చేవ్ (పార్టీకార్యదర్శి), వొరోషిలోవ్ (సుప్రీంసోవియట్ అధ్యక్షుడు), మికోయన్ (వాణిజ్యం), పాలుకోవ్ (ఆర్థికప్లానర్), పెర్వుఖిన్ (పరిశ్రమల ప్రవీణుడు) యీ పదిమంది రష్యాను పాలించసాగారు.

మొదట్లో వీరంతా సమష్టిగా రష్యాను పాలించాలనుకున్నారు, కాని అట్లూ జరిగలేదు. ముఠాపోరాటం ప్రారంభమైంది. చాలకాలంగా సెక్యూరిటీశాఖను చేజిక్కించుకొని వరహంతకుడని పేర్గాంచిన బెరియా అధికారంకోసం పట్టపన్నసాగాడు. మాలెంకోవ్, సైన్యాధికారులయొక్క, కృశ్చేవ్ సహాయంతో బెరియాను వురిదీసివేశాడు. అంతటితోబోలేదు. తర్వాతకృశ్చేవ్‌వర్గం మాలెంకోవ్‌ను ఎసరుపెట్టి, ప్రధాని పదవినుండి అతణ్ణి వూడబెరికారు; బుల్గానిన్‌ను రష్యా ప్రధానిగాజేశారు. కృశ్చేవ్‌వర్గానికి క్రైమియా అయిన మిఖోయిల్ ప్రధాని కావలసి యుండెను. కాని మాలెంకోవ్ — మొలటోవ్ వర్గాన్ని దెబ్బతీయాలంటే సైన్యాధికారుల సహాయమవసరమైనందున బుల్గానిన్‌ను ప్రధానిగా జేయవలసివచ్చింది. ప్రఖ్యాతి సేనాధిపతి జుకోవ్‌ను రక్షణశాఖ మంత్రిగా నియమించారు.

ఇటీవల రెండేండ్లుగా రష్యా ఆగ్రనాయకులలో ముఠాపోరాటం తీవ్రతరమైంది. స్టాలిన్‌కు అత్యంత ప్రీతిపాత్రులైన, పన్ని హితులుగావుండిన, బలీయవర్గమైన మాలెంకోవ్ — మొలటోవ్ — కగనోవిచ్ ముఠాపై కృశ్చేవ్‌వర్గం యుద్ధం ప్రకటించింది. ఇరువయ్యో పార్టీమహాసభలో, స్టాలినిజాన్ని రద్దుచేయబట్టడంతో, ఈ పోరాటం ప్రారంభమైంది. ఒకముఠాకు సిద్ధాంతకర్త పట్రటాయ మొలటోవ్, కాని ఆర్గనైజర్ మాలెంకోవ్ అయితే; మరొకముఠాకుసిద్ధాంతకర్త పుట్రటారు మికోయిల్, ఆర్గనైజర్ కృశ్చేవ్. ఈ రెండు వర్గాలకు మధ్యస్థంగావుంటూవచ్చిన వొరోషిలోవ్ కడపటకృశ్చేవ్‌వర్గంతో చేతులుకలపడంతో, సైన్యాధికారుల మద్దతుతో కృశ్చేవ్‌వర్గం బలపడిపోయింది. స్టాలిన్ అనుయాయులు మాలెంకోవ్—మొలటోవ్ — కగనోవిచ్ — పాబురోవ్ ప్రభృతులు, అమెరికా రాజకీయపదజాలం ప్రకారం, "అవెయిలబుల్" ఫిగర్సుఅయ్యారు. స్థానబలాన్ని కోల్పోయారు.

—కొరవ 12.వ పేజీలో

ఆరోగ్య లేహ్యము

మలబద్ధకము - అతిఉష్ణము - అజీర్ణములకు దివ్యౌషధము - కడుపునొప్పులు - మలేరియా జ్వరములను నివారించును

అన్ని మందులషాపులలో దొరకును 20 తులు దబ్బి రూ. 2 0 0

బాబిలాల్ ఫార్మసీ, సుబేదారుపేట - నెల్లూరు

ఇదీ లోకవృత్తం!

*** లోక సంచారి ***

- సిద్ధాంతాల సారం తెలిసింది - కాని వాటి ప్రయోగంలో నైపుణ్యం అవసరం
- అమెరికా అధ్యక్షుని ప్రకటన సమాధానానికి ఎక్కువ అనుకూలంగా నేవున్నది
- క్షీణిస్తున్న అరేబియా పరిస్థితి: మళ్లీ అగ్గి అంటుకున్న అల్జీరియా
- మానవాళిలో అసాధారణమైన ప్రేమజీవుల చరిత్ర

అనుకున్నంతపనీ అయినది. మన ప్రణాళిక, మనమెంత నడుములు బిగించినా పూడేట్లులేదు. ఇంకా 300 కోట్ల రూపాయలు ఆంగ్లేయులో, అమెరికనులో రుణంగా యిస్తే గాని కథ నడవదట. మన ప్రధాని యూరప్‌లో వుండగానే, దీనిసంగతి తేలుస్తారట.

ఇంత మునగావాం తేలావాం ఎందుకు తెసుకోవాలె? 'అన్నా, బయటెత్తు' అని తోసివనపోయే వారినెందుకు అడగవలె? ఇదంతా జరగడానికి కారణం? ఈతప్పెవరిది? అజ్ఞానులమైన మనందరిదీని.

కాని, రాజకీయవాదుల నడిగినా, ఆర్థికవేత్తల నడిగినా, పరస్పరం బ్రహ్మాండంగా ఆక్షేపించి, తామైతే అరచేతిలో మోక్షం చూపిస్తామంటారు. నిజానికి, వీరంతా ఒక అయ్యబడిలో చదువుకున్న వారే. ఒకరిని మించినవారొకరు. ఒకరు నడుములు బిగింపచేస్తే, ఇంకొకరు నడుములు విరగగొట్టిస్తారు.

మనకు రెండుమాటలు దొరికినవి. సోషలిజం, ప్రణాళిక. ఇవి మనుష్యులకోసం కల్పన చేయబడినవని మరిచి వాటిని ఆరాధ్య దైవములుగా కొల్వడం ఆరంభించాం. పూజా పునస్కారాలతో తృప్తిచెందక ఆ దైవతములు బలిని గోరినవి. ఇయ్యకతప్పుతుందా? ఈబలి మానవ ప్రాణంతో కాదు, మానవ శక్తితో.

దేశ కాలపరిస్థితుల ననుసరించి, మనం కొంచెం వేగంగా నడువవలసివుండినా, యింతగా ఆర్భాటం చేయవలసి లేకుండెను. ఇప్పుడైనా సవరింపుకు అవకాశం వున్నది.

మనకిపుడు కావలసింది మానవశక్తిని బలిగొనే సిద్ధాంతాలుగావు. కావలసింది Common sense వివేకం, ప్రజ్ఞ. సిద్ధాంతాల సారం తెలిసింది. వాటి ప్రయోగంలో నైపుణ్యం అవసరం.

♦ ♦ ♦

ఇదంతా యిట్లుండగా, నడుములు బిగించుకునైనా దేశాన్ని సౌభాగ్యవంతంగా, బలీయంగా చేసుకుందామని మనం తిప్పలుపడుతుండగా, చేతవున్న ఆయుధాలను కూడ విడుచానంటాడొక మహాయోగి!

ఒకవ్యక్తికి పరిపూర్ణత్వంపొందే వీలున్నది; యోగభోగముల అద్వైతసిద్ధిని అతడు సాధించగలడు. అది సాధకునికి సరియైనమార్గం.

కాని ఒకదేశానికి, జనసమూహానికి సాధన ను చేర్పవలసిన స్థితిలో మహాయోగస్థితి ననుసరించి వారు నడువవలెనంటే అది సాధ్యమా?

అవల, అణుశస్త్రములు సర్వము నవుండగా, మంత్రాలా అన్నట్లు మనమూ వాటితో సిద్ధంగా వుండక, వున్న వాటినికూడా అవల పారేసి సర్వాత్మత్వాంగల శత్రువుచేతుల కొ-నడం సముచితమా, సాధ్యమా?

సాధకులకిచ్చే సలహాలను సామాన్యులకిచ్చి మహాయోగులు లోకాన్ని కలవరపరచకూడదు.

అంటే, సామాన్యులకు సాధనను నేర్పవద్దని మా మతంకాదు. తప్పక నేర్పండి. యోగులయొక్క కార్యమే, కర్తవ్యమే అది. ఉదాహరణకు, కమ్యూనిటీభావం (సామాజికదృష్టి) లేనికారణ కమ్యూనిటీ ప్రాజెక్టులు నెరవేరడం దుస్తరంగనక, గ్రామదానం జరిగిన గ్రామాల వాతావరణమును పరిశీలించి పాఠాలు నేర్చుకోమని కమ్యూనిటీ ప్రాజెక్టు మంత్రికి తెలియజేయుట దమైనది. మంత్రికూడా ఆ మాటలను మెచ్చినారు.

ఈవిధంగా సాధనను క్రమంగా సామాహికంగా అలవరచే మార్గాన్ని చూపవలెను గాని, గబుక్కున ఒక జనసమూహం మహాత్యాగం చేయవలెనంటే అది నెరవేరేదని కాదు; అట్టి సలహా న్యాయముకూడా కాదు.

♦ ♦ ♦

ఈలోకం ఎంత విచిత్రమైనది. మానవుడు ధూర్తుడా, మూర్ఖుడా, బలహీనుడా, వీరుడా, ధీరుడా? ఎవరుచెప్పగలరు. ఈ మానవాళిలో ప్రేమజీవుల చరిత్ర మరింత అసాధారణమైనది.

కృష్ణపరమాత్మ యంతటివాడు 'నేమున్న ఎరుంగుదురా,……కూరుకురాదురేయి నాకెన్నడు…' అన్నాడు, రుక్మిణిసందేశం విన్నతర్వాత. ఎదమెత్తకేటిక సాదకుందరా మరి—అన్నాడు ఐసవరాల అప్పారాయకవి. అఖరున, ప్రేమించుసుఖమునకై, ప్రేమించుహాయికై, ప్రేమించుముక్తికై, ప్రేమించు ప్రేమకై, ఏమింకవలయురా?' అన్నాడు.

ప్రేమ ఒకవిధమా? ఈ మధ్యనే మధ్యప్రదేశ్‌లో ఒక పోలీస్‌జవాను తన నౌకరిలో జరిగిన తప్పువలని అవమానం భరించలేక, చావ నిశ్చయించి, తానుపోయినపిదప తన భార్యాపిల్లలకు దిక్కెవరని యోచించి వారిని చంపేసి, తన్ను చూపుకోలేకుండగా పట్టుబడినాడు. పిచ్చివాడు తన భార్యాపుత్రాదులను అంతగా ప్రేమించాడు, తన అజ్ఞానంలో వారిని చంపివేసేంతగా!

తాను వలచింది లభ్యంగాకపోగా మరణించబోయే మనిషిని రక్షించే కథయేగదా కాంతారాం పూర్వంతీసిన 'ఆర్మీ' చిత్రం!

ఇటీవలిటీవల జరిగిన కొన్ని వలపుకథలు నమ్మరానట్టివిగా వున్నవి! ఒక విద్యార్థి ఒక పిల్లను ప్రేమించాడు. పాటివారొకరు, వానికంటె రూపసి, గడుసరి ఆ పిల్లను ఆకర్షించాడు. మొదటి ప్రేమికునికి కోపంవచ్చింది. పాతకాలపదికే పత్రికలో పోకిరివానికి ఒక ప్రకటనచేయించాడు: 'నాకు చాలా ఆప్యాయమైన నేస్తాన్ని దొంగలించావు! వాపస్ చేయవలసింది! ఈ దొంగ ఎవరైంది ఆ దొంగేఎరుగును!' అంతట ఆదొంగ'

—కొరవ 8వ పేజీలో

★ పల్లెలు ★

బ్రహ్మదేవం అత్తివరపు మోహనమ్మ తోటలో వనమహోత్సవం

6 తేది, తోటపల్లిగూడూరు జాతీయ విస్తరణ సేవాకేంద్రంవారి పేరుతో, బ్రహ్మదేవంలో స్వర్గీయ అత్తివరపు మోహనమ్మ తోటలో వనమహోత్సవం పెద్దఎత్తున కడువేడుకగా జరిగింది. కలెక్టరు శ్రీ మొహిబుల్లాగారు మొదటి మొక్కనునాటి ప్రారంభోత్సవం గావించారు.

విశాలమైన ఆ మామిడితోటలో, పూపొదరిండ్ల మధ్యవున్న స్వర్గీయ మోహనమ్మ సమాధిచుట్టూ కొబ్బరిమొక్కలు, జిల్లా అధికార్లు, పౌరప్రముఖులచే నాటబడినవి. ఈ వుత్సవానికి నెల్లూరునుండి మండలాధికార్లు, న్యాయవాదులు, ప్రముఖవ్యక్తులు, పాత్రికేయులు పెక్కుమంది వచ్చారు. శ్రీ అత్తివరపు దశరథరామిరెడ్డిగారు చక్కని ఏర్పాట్లుచేశారు. వనమహోత్సవానికి ముందు, వచ్చిన అతిథులందరూ మోహనమ్మ శాశ్వత విశ్రాంతికి దివ్యంగా నిర్మింపబడివున్న సమాధిని తిలకించారు. పిదప అత్తివరపు రామయ్యగావించిన తేనీటి విందులో పాల్గొన్నారు. తదనంతరం కలెక్టరుగారి అధ్యక్షతన వనమహోత్సవ సభజరిగింది. డి. డి. ఓ. ఈశ్వరయ్యగారు స్వాగతమిచ్చారు. శ్రీ మొహిబుల్లా, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ రఘునాథరెడ్డిగారలు వృక్షములను పెంచవలసిన అవసరాన్నిగూర్చి, దీనికి వ్యవసాయశాఖ చేస్తున్న సహాయాన్ని గూర్చి వివరించారు. సభానంతరం పిల్లలకు పెప్పరమెంట్లు, పలకలు పంచబడినవి. —గా.వి.

విడవలూరు సామరస్యసంఘం

రైతుకూలీ సామరస్యసంఘ సమావేశం శ్రీ పాశం సుబ్బరామరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. బంజరుభూములను వెంటనే పేదలకు పట్టాలివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. చావులి గ్రంథాలయాభివృద్ధికి విరాళాలు సేకరించి కృషి చేయాలనీ; రూరల్ బిల్డింగు సొసైటీ నెలకొల్పుటకు ప్రయత్నించాలనీ; యీ పారికాలని విషయంలో శ్రద్ధవహించుటకు నిర్ణయించబడి, తగిన చర్యలు జరుపుటకు సుబ్బరామరెడ్డికి అధికారమివ్వబడింది.

—కొరవ 8.వ పేజీలో

25వ పర్యాయము రక్తదానం



శ్రీ యస్. వి. నరసింహరావు

'రక్తదాత' యస్. వి. నరసింహరావుగారు 25వ పర్యాయం 4 తేది మద్రాసు బ్లడ్ బ్యాంకిలో తన రక్తాన్నిచ్చి చరితార్థుడయ్యాడు. ఈ రోజులలో ఒక్కసారి రక్తాన్నిచ్చే ఆరోగ్యంగాని, ఆలోచనగాని వుండేవారు అరుదు. శ్రీ నరసింహరావుగారికి భగవంతుడు వీటి రెంటిని ప్రసాదించి, ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నాడు. తాను 25 వ పర్యాయం రక్తాన్నివ్వగలిగినందుకు సంతోషచిహ్నంగా శ్రీ నరసింహరావుగారు నెల్లూరు రెడ్‌క్రాస్ సంఘానికిరు.116లు విరాళమివ్వడం ముదావహం. 25 పర్యాయములు రక్తదానమిచ్చిన నరసింహరావుగారికి మా అభినందనలు. వీరికి భగవంతుడు ఆయురారోగ్యములను ప్రసాదించుగాక!

కాకర్ల కావాక్షయ్యగారి పక్షవాతనివారణి దివ్య

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, మదరివాతం, చచ్చు, తిమ్మిరులను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71364 రు.

బ్రాంచి: 7, పాలంగపాతకోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

వెల్కాము వలుబ్బలేట్లు

విమర్శనము

పిజయలాడ్జిలో వ్యభిచార కార్య కలాపాలు, బ్రాందీకైపు పిలాపాలు

ముగ్గురు వ్యభిచారిణులు, నలుగురు బ్రాంది యజమానులు అరెస్టులు

పిసిమా దుక్స్తా చిమ్మీకాంతం, గుంబూరుసరుకు సరోజ, చిందుబిరుదేపట దిగుమతి కుంకుమబొట్టుతో నింగారించిన ముస్లింలేటి షేక్ కాసింవీలి అరెస్టులు, శిక్షలు.

బెల్లూరు ఆర్టిరోట అగ్రహారంలో "విజయలాడ్జి"అనే బిరుదుగల్గిన ఒక లాడ్జి కొద్దిరోజులనుండి నడుపబడుతున్నదని మీరు ఎరుగుదురు. ఆ లాడ్జి యజమాని ఒక ప్రొఫెషనల్ కాంట్రాక్టరు. ఆయన ఆ లాడ్జిని ఏర్పాటుచేసింది వ్యభిచారం జరపడానికే. ఆ లాడ్జిలో వ్యభిచారం జరుగుతున్నదని పోలీసువారికి ఫిర్యాదులు అందినవి. ఆ ఫిర్యాదులపై ఇన్స్పెక్టరు శ్రీ ఎ. ఎస్. సుబ్బారెడ్డి, డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డిగారల ఆధ్వర్యమున ఒక రహస్య విచారణ జరిపించుటకు భిక్షాల్బిందయ్యను పూనుపంటున్నారు. ఉద్దేశ్యమన్నది పరిపూర్ణమవుతుందని ఆశిస్తున్నాము.

కొలదిమాసములక్రితం మా గ్రామమునకు యిద్దరాటి ఆసిసి కార్యాల్లో పరిచేసిన వక్షని మరియొక విషయమ్మార్థంగా ప్రాప్తిస్తున్నాము.

దొడ్ల బలరామరెడ్డిగారి అస్తమయం

బుద్ధిరెడ్డిపాలెం వ్యక్తియు కొడ్ల వెంకట్రామకృష్ణారెడ్డిగారి పుత్రుడు వరలక్ష్మిగారి భర్తయు, దివంగత కొడ్ల వెంకటరెడ్డిగారి సోదరుడున్న, శ్రీ యస్. ఆర్. వెంకటరత్నంగార్ల వియ్యాలవారు కొడ్ల శ్రీనివాసులరెడ్డి, కొడ్ల వెంకట్రామిరెడ్డి గార్ల బావమరిదిన్న యైన శ్రీ కొడ్ల బలరామరెడ్డిగారు నాడు ప్రొద్దుక్రమంలో, యీ మధ్య వెంగళరావులో వుంటుండి కాలు.

5 వ తేది సోమవారంనాడు వెంగళరావు బజ్జులో బస్సులో ప్రయాణం చేస్తూ ఆకస్మాత్తుగా మంచుకు వచ్చి మృత్యుగ్రహణకు పాత్రులైరు. బుద్ధుబాబు ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, ఆస్థాడి యుపరో వీరు సంతాపమిచ్చి మరి ఆస్థికలాగా వెంగళరావుకు వచ్చి అక్కడ నుండి వైద్యశాస్త్రి కోవడం చేయబడ్డారు. ఈ మధ్యనుండా ధర్మదాతగా పేరొక్కిన్నట్లుగా వ్యభిచార వేరం

— పల్లెలు —

(5 వ పేజీకొరవ)

లైబ్రరీ గ్రంధాలయానికి రూ. 116 లు విరాళమిచ్చుటకు శ్రీ పాశం సుబ్బరామరెడ్డి గారు వాగ్దానం చేయడం అభినందించదగిన విషయం.

* * *

అస్పృశ్యతా ప్రబోధం

జిల్లా హరిజనసేవకసంఘ ఆధ్వర్యమున వడియూరం కొయ్యప్ప, బోయిన పెంచలు నరసింహం, ఇక్కా చెంచయ్యగారలు జూన్ 17 తేదినుండి జులై 6 వరకు నెల్లూరు తాలూకాలో పదిహేను గ్రామాలు పర్యటించి అస్పృశ్యతా నివారణ ప్రబోధం గావించారు. ప్రతిగ్రామంలో బహిరంగ సభలు, కరపత్రాల పంపకం జరిగాయి. హరిజన స్థితిగతుల పరిశీలన జరిగింది. గత 30 తేది కోవూరు తాలూకా అలగానిపాడు గ్రామంలో కలెక్టరుగారి అధ్యక్షతన జరిగిన హరిజన దినోత్సవంలో పాల్గొన్నారు.

—ఓ. వి.

* * *

సూళ్లూరుపేట కమిటీ

ఆంధ్రకేసరి శిలావిగ్రహ ప్రతిష్ఠాపనను గూర్చి చర్చించుటకు గత 30 తేది శ్రీ అరవ భూమి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగి, విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీకి శ్రీ యాగంటి రామలింగంగారు కన్వీనరుగా; శ్రీయుతులు అరవభూమి రామచంద్రారెడ్డి, వేనాటి వెంకటరెడ్డి, మొట్టరెడ్డి ఎర్రపరెడ్డి, షేక్ దస్తగిరిసాహెబ్, వి. శివలాల్ గారలు సభ్యులుగా ఎన్నుకోబడిరి.

—ఓ. వి.

* * *

ఇందుకూరుపేట వీడ్కోలు

ఉద్యోగ విరమణచేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ కృత్తివెంటి వెంకటరావు గారికి, ఉపాధ్యాయులు శ్రీ అద్దంకి రాధాకృష్ణమూర్తి గారికి, శ్రీ మాగుంట కోటారెడ్డి హైస్కూలు విద్యార్థి సారస్వత మండలి, ఉపాధ్యాయ సంఘంవారు సంయుక్తంగా 8 తేది ఘనమైన వీడ్కోలు సన్మానం గావించారు. స్థానిక పెద్దలు, పాఠశాల నిర్వాహకులు పెక్కుమంది పాల్గొనిరి.

—ఓ.వి.

* * *

క్రొత్త పంచాయతీలు

కనిగిరి తాలూకాలోని పులికుంట్ల, రాళ్లపల్లి, హుస్సేన్‌పురం, చిలమకూరు, ఉమ్మనపల్లి, కంభాలదిన్నె, వీరరామపురం, వేములపాడు, దాడిరెడ్డిపల్లె, హనుమంతునిపాడు గ్రామాలలోను; పొదిలితాలూకాలోని గరిమెనపెంట, గొల్లపల్లి, మల్లవరం, సురేపల్లి, కలవాలియగ్రామాలలో క్రొత్తపంచాయితీ బోర్డులను నెలకొల్పవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వుత్తరువుజేసింది.

* * *

బుచ్చి వనమహోత్సవం

3 తేది, శ్రీ డి. యం. క. రెడ్డిగారి అధ్యక్షతన వనమహోత్సవం వైభవంగా జరిగింది. వనమహోత్సవ ప్రాధాన్యతనుగూర్చి సభాధ్యక్షులు శ్రీ డి. యం. క. రెడ్డి, హెడ్మాస్టరు శ్రీ వరదరాజన్, అగ్రికల్చర్ డెమాన్‌స్ట్రేటరు శ్రీ దశరథరామరెడ్డి ప్రభృతులు వుపన్యసించారు. కోవూరు ఎలక్షన్ డిప్యుటీతాసిల్దారు శ్రీ బి. లాజరస్ గారు, చెట్లు పుత్రసంతానములలో ఒకటనిచెప్పి వందన సమర్పణంజేశారు. బడిపిల్లలకు పప్పుబెల్లములు పంచబడినవి. హైస్కూలు, సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, గవర్నమెంటు ఆసుపత్రి మున్నగుచోట్ల చాలమొక్కలు నాటబడినవి. ఈ కార్యక్రమమంతా శ్రీ లాజరస్‌గారు ప్రత్యేకశ్రద్ధతో విజయవంత మొనర్చడం ప్రశంసనీయం.

—ఓ.వి.

* * *

చాకలకొండస్కూలు

గ్రామంలోని హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో ఇ. యస్. యల్. సి. పరీక్షకు గత ఏప్రెల్‌లో 14 మంది కూర్చొనగా 13 మంది వుత్తీర్ణులయ్యారు. అంటే నూటికి 93 గురు ప్యాసయ్యారన్నమాట. యువ హెడ్మాస్టరు శ్రీ రాధాకృష్ణమూర్తిగారు అభినందనీయులు.

* * *

కాకొల్లువారిపల్లె పాఠశాల

శ్రీ ధనెంకుల నరసింహంగారి నిరంతర కృషి, శ్రద్ధతో పేదబాలుర వసతిగృహం నిర్వహింపబడుతూ, తద్వారా 300 మందికి పైగా విద్యార్థులతో 10 మంది వుపాధ్యాయులతో దినదినప్రవర్ధమానమౌతూ, నేడో రేపో మిడిల్ స్కూలు అగుటకు సిద్ధంగావున్న స్పెషల్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో ఇ. యస్. ఎల్. సి. పరీక్షకు 20 మంది కూర్చొనగా, 15 మంది వుత్తీర్ణులయ్యారని వినడం సంతోషకరం. పాఠశాల అభివృద్ధికి అయిదేళ్లుగా పనిచేస్తున్న హెడ్మాస్టరు శ్రీ ఇప్పగుంట సుబ్బారావుగారి కృషి చెప్పుకోదగింది. వారు జీతంతీసుకొనే వుపాధ్యాయుడుగాగాక స్కూలుతనదిగా భావించి ప్రత్యేకశ్రద్ధ వహించి యీ అభివృద్ధిస్థితికి తెచ్చారు. అలాంటివారు బదిలీకావడం స్కూలు దురదృష్టమనే చెప్పవలసి వుంటుంది. అయిదేళ్లు యీ స్కూలుకు సేవజేసిన శ్రీ సుబ్బారావు గారికి మా అభినందనలు.

ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి:- ఈ స్కూలుకు అనుబంధంగా నిర్వహింపబడుతున్న అనాథశరణాలయానికి ప్రభుత్వం చిల్లిగవ్వ యివ్వడంలేదు. ధనెంకుల నరసింహంగారు జోలెత్తుకొని గ్రామాలమీదకుపోయి, వుదారులైన రైతులవద్ద ధాన్యం వగైరాలు వసూలుజేసి నిర్వహిస్తున్నారు. ఇలాంటి పెద్దసంస్థను ఒక్కరు నిర్వహించడం సాధ్యపడదు. ప్రభుత్వం యీ శరణాలయానికి తగినసహాయం చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

—గ్రామస్థుడు

* * *

సిద్ధవరం శిక్షణ శిబిరం

కడపజిల్లా పోరుమామిళ్ల జాతీయవిస్తరణ సేవాకేంద్రంవారి ఆధ్వర్యమున, ఐదవ గ్రామనాయకుల శిక్షణ శిబిరం గత 23 నుండి సిద్ధవరం గ్రామంలో జరిగింది. ప్రారంభోత్సవసభకు పంచాయితీ అధ్యక్షులు శ్రీ క. లక్ష్మయ్యగారు అధ్యక్షతవహించారు. బి. డి. ఓ. గా శ్రీ టి. రాజగోపాచారిగారు అభివృద్ధి పథకాలు, ప్రజలివ్వవలసిన సహకారం మున్నగు విషయాలనుగూర్చి చక్కగా వివరించారు. వివిధ విషయాలపై వుపన్యాసాలు, శ్రమదానం, ఆటలపోటీలు కార్యక్రమం నిర్వహించబడింది. 36 గ్రామాలకు చెందిన నాయకులు యీ శిబిరములో శిక్షణ పొందారు.

—ఎన్. వేదాదయ్య

* * *

పాకల ప్రకటన

"...నేను కొంతకాలం కమ్యూనిస్టుపార్టీ సానుభూతి పరుడుగావుండినాను. కాని రాజకీయములమీద, రాజకీయపార్టీలమీద ఏహ్యభావంకలిగి, మే నెల నుండి సంబంధం పూర్తిగా వదలుకొన్నాను. కావున కమ్యూనిస్టుపార్టీతో గాని మరి ఏ పార్టీతో గాని నాకు సంబంధంలేదని నామిత్రులు తెలుసుకుందురుగాక!"

—దాచూరి రామిరెడ్డి

* * *

ఆత్మకూరు హైస్కూలు

స్కూల్ ఫైనల్ తప్పిపోయి తిరిగా చేరుటకు పోయిన నాశ్మెటి సుందరరామిరెడ్డి అను విద్యార్థిని హెడ్మాస్టరు కొట్టి పోలీసుకు అప్పగించారని, అంటిని ఆ విద్యార్థి తనకు తగిలిన దెబ్బలకు డాక్టరువద్ద సర్టిఫికేట్ పొంది, జుడిషియల్ ఫస్ట్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసు పెట్టినట్లు తెలుస్తున్నది.

—టి. చంద్రశేఖరరెడ్డి

* * *

కలిచేడు గ్రామాధికార్లు

7-6-57 తేది 'జమీన్‌రైతు'లో ప్రకటించిన విధంగా తాము రివిన్యూ యిన్‌స్పెక్టరు నిర్బంధంమీద జమాబందికి హాజరైనామనేది యదార్థం కాదని, జమాబందికి హాజరు కావద్దని తమకు ఎవ్వరూ చెప్పనందునను, తమకు విషయం తెలియనందునను హాజరయ్యామని ఆ గ్రామాధికార్లు తెల్పుతున్నారు.

ఇదీ లోకవృత్తం

(5-వ పేజీ కొరవ)

కొంచెం వికటించి, ఆ పిల్లను ఎట్లా సమాధానపరిచాడో తెలియదుగాని మొత్తాన సంతోషంగా తన మిత్రునికి 'కన్యాదానం' చేశాడు. కాని ఇట్లా జరిగేది కోటికొక్కటి.

రుమేనియాలో ఒక గ్రామంలో క్రిస్టియా, ప్రిస్టియా అనే సోదరులిద్దరు ఇద్దరు అక్కచెల్లెండ్రను ప్రేమించారు. ఆ సుందరీమణులకు యింతలో మనసుమారి, ఈ సోదరద్వయంకంటె అందగాళ్లని తాము మెచ్చిన ఇంకో సోదరద్వయంపై ప్రేమకుదిరింది. ఇక దగిలింది సోదరద్వయములకు. బాకులుతీసుకొని పోట్లాడుకుని, ఏ ద్వయానికి తక్కువదెబ్బ తగులుతుందో ఆఖరున, ఆ ద్వయం ఆ పిల్లలను గైకొనవలసినట్లు ఈ ద్వయద్వయం రహస్యంగా ఒడంబడినారు. ఈ సంగతి ఆ రమణులకు తెలిసింది. వారు వెంటనే నలుగురినీ 'డిస్మిస్' చేశారు. సాంప్రదాయకులు, బంధువులు అయిన ఇంకో యిద్దరు యువకులను పెండ్లాడి, వారు సుఖపడ్డారు.

ఇదే రుమేనియా కథయే. అందాలపోటీలో ఒక రమణి గెల్చింది. అదిమొదలు ఎంతో మంది ఆమెను పరిణయమాడడానికి ఎగబడినారు. ఆమె ఏదో విధాన అందరినీ కాంతి పరచింది. కాని అయిదుగురుమాత్రం పట్టువిడలేదు. ఆ సుందరికి తెలియకుండా, ఈ అయిదుగురు ఒక గదిలో చేరినారు. అక్కడ ఒక చేత మద్యం, ఇంకొకచేత పిస్టల్ పట్టుకొని కార్యక్రమం ఆరంభించారు. వారి ఒడంబడిక ఏమనగా, ఎవడు బ్రతికితే వాడు ఆ సుందరిని చేబట్టవలెను.

తెల్లవారేసరికి గదినిండా అయిదుశవాలు! పోలీసులకు తెలిసింది. పాపం!

నిర్దోషియైన కన్యను 'ప్రజాహితానికి అపకారి' అని నిందించి, ఆవూరినుంచి వెడలగొట్టినారు!

* * *

'ఇన్ ఫ్లూయెంజా' ప్రపంచవ్యాప్తి, ప్రఖ్యాతి రెంటినీ పొందిందని తెలుసుకున్నాముగదా! ఆస్ట్రేలియావారు దీనికి చికిత్స,విరుగుడు కనిపెట్టినారనికూడా విన్నాము. లండన్‌లో సైట్ స్లెమింగ్ మైక్రోబయాలజికల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆసియా ఇన్‌ఫ్లూయెంజా వైరస్ విషయమై పరిశోధన జరుగుతున్నది. ఈ వైరస్‌వల్ల లండన్‌లో జనానికి జాడ్యం కలిగింది. అట్టి రోగులకు ముందా మందు యిచ్చి చూస్తారు.

ఒక అమెరికన్ వైద్యపత్రికలో రష్యాలో ఈ జాడ్యానికి సంబంధించిన వాక్సైన్ తయారైనట్లు ప్రకటించబడింది. అది పొడిపదార్థంటుంది. ముక్కున పీల్చేది. ఒక కోటిమందికిపైగా రష్యాలో దీనివల్ల రెండేండ్లనాడు జాడ్యం నివారించబడినదనీ, మళ్లీ ఎవరికీ రోగం రాలేదనీ అంటున్నారు. దీని సంగతేమిటో తెలుసుకోవలసిఉదని ఒక విషయజ్ఞుడు విజ్ఞప్తి చేశాడు.

హోమియోపతిలోకూడా ఈ జాడ్యానికి సరిపడే చికిత్సవున్నదని వినికిడి. చాలమంది దీనినిగూర్చి వ్రాస్తున్నారు. ఈ పరిశోధన గట్టిగా జరిగితే జనానికి చాల మేలుకాగలదు.

* * *

రష్యా, అమెరికాలు నిరాయుధీకరణ విషయంలో పరస్పరం ఇతోధికంగా సమీపిస్తున్నట్లు కన్పిస్తుంది. అమెరికా అధ్యక్షునికి తన మంత్రుల గొడవలు కొంచెం బాధకల్గించినట్లున్నది. రష్యా, సమాధానానికి అనుకూలంగా ఏదైనా సూచనచేస్తే, తాను దానిని గూర్చి ఆలోచిస్తానన్నాడు. రష్యావారిని నమ్మడమే కష్టంఅని డల్లెస్ అంతకుముందు ప్రకటించివుండెను. అందువల్ల అమెరికా అధ్యక్షుని ప్రకటనవలన అమెరికా పాలసీ మారిందని భావించవచ్చునా అని విలేఖరులడిగితే, అదేమీలేదండీ అని అమెరికా అధ్యక్ష కార్యాలయ కార్యదర్శి అన్నారు. ఆయన మాటకేమిగాని, మొత్తాన అమెరికా అధ్యక్షుని ప్రకటన సమాధానానికి ఎక్కువ అనుకూలంగానే వున్నదని అమెరికా విషయజ్ఞుల భావన.

* * *

అరేబియాలో నానాటికీ పరిస్థితి క్షీణిస్తున్నది. జోర్డాన్ దేశంలో సిరియా, ఈజిప్టు దేశాలు సంబంధాలను త్రెంచుకుంటున్నవి. ఇప్పుడు అమెరికా మిత్రబృందంలో అక్కడ లెక్కచేయదగినవి — జోర్డాన్, ఇరాక్, సౌదీఅరేబియా, లెబనాన్. రష్యాను బహిరంగంగా సమర్థిస్తూ, రష్యాచేసిన మేలును ప్రకటిస్తూ, ఈజిప్టు, సిరియాలు పాశ్చాత్య ప్రపంచంజేసిన 'ఘన' కార్యాల పట్టికను ప్రకటిస్తున్నవి!

అరబ్ ఏకీభావం వ్యర్థమైనది. అగ్రరాజ్యాలు పెద్దవి రెండు అరేబియాలో ప్రవేశించినవి. ఈ రెండు కొట్లాటలకు సంబంధించియే అరేబియాలో యిక ప్రగతికలుగుతుంది!

* * *

అల్జీరియాలో మళ్లీ అగ్ని అంటుకున్నది. అక్కడ పోరాటంలేదు. అమాంతం జనాన్ని చంపివేయడమే జరుగుతున్నది. ఇట్టి ఘోరకృత్యాలు జరుగుతున్నవని ఉభయపక్షాలు పరస్పరం నిందించుకుంటున్నవి.

ఆఖరుకు 'యిది హంగరీ' తాత ఆయ్యేట్లున్నది. అంతర్జాతీయ పరిశీలన జరగవలసే వుంటుంది. కాని అల్జీరియా మిత్రబృందపు ఆవరణంలోనూ, హంగరీ శత్రుకూటం ఆవరణంలోనూ వున్నవి. గనక హంగరీమీద చూపే ఉత్సాహాన్ని అంగ్లేయులు, అమెరికనులు అల్జీరియామీద చూపజాలరు! కాని పరిస్థితి వారిని మించిపోగలదు!

మాస్కోకు డాక్టర్ మోదీ

నేత్రదాత పద్మశ్రీ యం. సి. మోదీకి మైసూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ సైన్స్ అనే గౌరవ డిగ్రీనిచ్చుటకు తీర్మానించింది.

డాక్టర్ మోదీ ప్రపంచ యువజన సభలో పాల్గొనుటకు యీ మాసం మధ్యలో మాస్కోకు పోయి, రష్యాలోని ముఖ్యమైన నేత్ర చికిత్సాలయాలను చూస్తారట.

నెల్లూరుజిల్లాలో రివిన్యూ డివిజన్లు, పీర్ఖాల పునర్విభజన

ఎస్టేటుగ్రామాల విలీనం ఫలితంగా

ఎస్టేటు గ్రామాల రద్దుమూలకంగా, నెల్లూరు రివెన్యూశాఖలో అనేక మైన మార్పు లేర్పడినవి. ఈ మార్పులు జూలైనెల 1 తేదినుండి అమల్లోకి వచ్చినవి. ఇందులో ప్రధాన మైన మార్పు పూర్వపు నెల్లూరుడివిజన్ పునరుద్ధరణ, అనేక క్రొత్తఫిర్కాల అవతరణ.

కొన్ని ఆఫీసులరద్దు

1-7-57 తేదినుండి, వెంకటగిరి డివ్యూటీ కలెక్టరు-ఎస్టేట్ మేనేజరు కార్యాలయాన్ని; వింజమూరు, చుండి, పామూరు, నెల్లూరు, పాదలకూరు ఎస్టేట్ మేనేజర్ల ఆఫీసులను; మార్కెట్ల (కనిగిరిశాలూకా), పాయదుపేట, ముస్నారుపోలూరు స్పెషల్ డిప్యూటీ శాసి ల్దార్ల ఆఫీసులను ప్రభుత్వం రద్దుచేసింది.

రివిన్యూడివిజన్లలో మార్పులు

నెల్లూరులో రివెన్యూడివిజనల్ ఆఫీసరు కార్యాలయం పునరుద్ధరించబడింది. రివెన్యూ డివిజన్ల బౌండరీస్ డిస్ట్రిక్ట్ యీ క్రిందివిధంగా మార్పుచేయబడింది.

డివిజన్ పేరు.	డివిజన్లలోని తాలూకాలు
1. నూడూరు	1. నూడూరు
	2. నూళ్లూరుపేట
	3. వెంకటగిరి
2. నెల్లూరు	1. నెల్లూరు
	2. ఆత్మకూరు
	3. కావూరు
3. కావలి	1. కావలి
	2. కోవూరు
	3. ఉదయగిరి
4. కందుకూరు	1. కందుకూరు
	2. కనిగిరి
	3. పొదిలి
	4. దర్శి

మళ్ళీ ముత్తుకూరు సబ్‌తాలూకా

పూర్వం రద్దుచేయబడిన ముత్తుకూరు సబ్ తాలూకా పునరుద్ధరించబడింది. అందులో క్రొత్తగా ఏర్పాటైన ముత్తుకూరు, సర్వేపల్లి, మనుబోలు ఫిర్కాలు చేర్చబడినవి. ముత్తు కూరులో డిప్టీతాసిల్దారు జూలై 1 తేదినుండి పనిచేస్తున్నారు.

ఈ మార్పుల మూలకంగా జిల్లాలోని ప్రస్తుత రివెన్యూతాలూకాలలో ఎట్టిమార్పులం వుండవు.

1-7-57 తేదినుండి అన్ని ఎస్టేటు గ్రామాలు తాసిల్దార్ల పాలనలో అజమాయిషీలో వుంటాయి.

సూళ్ళూరుపేటకు తాసిల్‌దారు

నూళ్లూరుపేటలో ప్రస్తుతమున్న డివ్యూటీ తహసిల్దారు పదవిని, తాసిల్దారుహోదాకు పెంచారు. అంటే నూళ్లూరుపేట తాలూకా యిఖమీదట తాసిల్దారు పాలనలో వుంటుంది.

9 మంది డిప్టీ తాసిల్దార్లు

1-7-57 నాడుండి తాసిల్దార్లతోపాటు నూడూరు, నూళ్లూరుపేట, ఉదయగిరి, కందుకూరు, కనిగిరి, వెంకటగిరి, ఆత్మకూరు, కావలి, కావూరులలో హెడ్ క్వార్టర్సు డిప్యూటీ తాసిల్దార్లు పనిచేస్తారు.

మైనర్ యిర్రిగేషన్ సూపర్ వైజర్లు

నూడూరు, వెంకటగిరి, నూళ్లూరుపేట తాలూకాలకు కలిపి, నూడూరు హెడ్ క్వార్టర్సుగా ఒక మైనర్ యిర్రిగేషన్ సూపర్ వైజరున్నూ; కావూరు, నెల్లూరు, ఆత్మకూరు, కోవూరు, కావలి, ఉదయగిరి తాలూకాలకు కలిపి, నెల్లూరు కార్యాలయ స్థానంగా మరొక మైనర్ యిర్రిగేషన్ సూపర్ వైజరున్నూ; కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలకు కలిపి, కందుకూరు కేంద్రంగా వేరొక మైనర్ యిర్రిగేషన్ సూపర్ వైజర్ . యిట్లా మొత్తం మన్నూరు మైనర్ యిర్రిగేషన్ సూపర్ వైజర్లు వుంటారు.

క్రొత్తఫిర్కాల అవతరణ

రెవ్యులర్ రివెన్యూ తాలూకాలలో క్రొత్తగా ఎస్టేటు గ్రామాలు విలీనంకావడం వల్ల క్రొత్తగా కొన్ని రివెన్యూ ఫిర్కాలు ఆవతరించినవి. కాని దర్శి, పొదిలి, వెంకటగిరి, కోవూరు తాలూకాలలో మాత్రం కొత్త ఫిర్కాలు అవతరించలేదు. మిగతా 9 తాలూకాలలో మాత్రమే కొన్ని క్రొత్త ఫిర్కాలు వచ్చాయి. ఏ ఏ తాలూకాలలో ఎన్నెన్ని ఫిర్కాలు ఏర్పాటు చేయబడినదీ, ఏ యే క్రొత్త ఫిర్కాలు ఏర్పాటైనదీ, ఆట్టి క్రొత్త ఫిర్కాలలో ఏ యే గ్రామాలు చేర్చబడినది సవివరంగా యీదినువ యిస్తున్నాము.

ఆత్మకూరు తాలూకా

అనుమసముద్రం, ఆత్మకూరు, చిరమన, అనంతసాగరం, కలువాయి, మహిమలూరు, విరువూరు - అను 7 ఫిర్కాలుగా ఆత్మకూరు తాలూకా విభజింపబడినది.

అందులో అనుమసముద్రం అనే కొత్త ఫిర్కాయున్న, దేవరాపల్లె ఫిర్కాకుబదులు అనంతసాగరం ఫిర్కా - రెండు క్రొత్త ఫిర్కాలు ఏర్పడినవి.

అనుమసముద్రంఫిర్కా గ్రామాలు

1. అనుమసముద్రం, 2. గుడిపాడు, 3. కాకర్లపాడు, 4. కొండమీదికొండూరు, 5. పుదిపాడు, 6. పెరమన, 7. పునుగోడు, 8. అనుమసముద్రంపేట, 9. లుక్కాపురం, 10. చందలూరుపాడు, 11. చిన్నబ్బిపురం, 12. చౌటపేనువరం, 13. గండువారిపల్లి, 14. కువ్వూరుపాడు, 15. పెద్దబ్బిపురం.

అనంతసాగరంఫిర్కా గ్రామాలు

1. అనంతసాగరం, 2. ఆమనిచిరువెళ్లి, 3. చెడుమనుపల్లి, 4. బొమ్మవరం, 5. దేవరాయపల్లి, బిట్ 1, 6. దేవరాయపల్లె బిట్ 11, 7. గొరవరం, 8. ఇనగలూరు, 9. మంనుపల్లి, 10. పదమటికంధంపాడు, 11. పాలెళ్ల పల్లి, 12. పుప్పలపాడు, 13. వరికుంటపాడు, 14 చాపరాళ్లపల్లి, 15. కామిరెడ్డిపాడు, 16. తోళాపురం, 17. సోమశిల.

గూడూరుతాలూకా

1. గూడూరు, 2. ఓడూరు, 3. తిక్కవరం, 4. బల్లవోలు, 5. కురుగొండ, 6. కోట, 7. ఎల్లసిరి, 8. వాకాడు - అను 8 ఫిర్కాలుగా గూడూరుతాలూకా విభజించబడినది.

అందులో ఓడూరు, బల్లవోలు, కురుగొండ మాత్రం క్రొత్తఫిర్కాలు.

ఓడూరుఫిర్కా గ్రామాలు

1. ఓడూరు, 2. భువనగిరిపాళెం, 3. ఆయ్యావారిపాళెం, 4. తీపనూరు, 5. మేనకూరు, 6. పెదపెరియ, 7. రాచపాళెం, 8. వెలబల్లి, 9. బూదవం, 10 కాండ్ర, 11. తిమ్మసముద్రం, 12. కొండానుంట, 13 పెందోడు, 14. వెదిచర్ల, 15. పాలిచెర్ల 16. కుందవరువారుపాడు, 17. మంగలపూడి, 18. పాలిపాడు, 19. పాలిచెర్ల రాజపాళెం.

బల్లవోలుఫిర్కా గ్రామాలు

1. బల్లవోలు, 2. వింజివరం, 3. పొన్నకోలు, 4. ఏనూరు, 5. మోమిడి, 6. తమ్మెనపట్నం, 7. అడ్డదిల్లి, 8. పెళ్లపాళెం, 9. తూపల్లినాపూరు, 10 కొత్తపట్నం, 11. కార్లపూడి, 12. పిడ్డవరం, 13. ఉత్తమ నెల్లూరు, 14. ఇలుకూరుపాడు.

కురుగొండఫిర్కా గ్రామాలు

1. కురుగొండ, 2. చిలమత్తూరు, 3. కల్లిపేడు, 4. కుచివాడ, 5. అయ్యపరెడ్డిపాళెం, 6. ముద్దాలి, 7. కేశవరం, 8. రుద్రాయపాళెం, 9. ఆచార్లపార్లపల్లి, 10. విజయనెల్లూరు, 11. కొండువల్లిపాడు, 12. మునుమాల, 13. బత్తలాపురం, 14. వాకాటివారి కండ్రిక, 15. ఓబిలి, 16 పంట్లూరు, 17. కాపులూరు, 18. సీతారాంపురం, 19. వెంకమాంబాపురం.

• • •

నెల్లూరు తాలూకా

ముణుముడి, నెల్లూరు, కేసూరు, ఇందుకూరుపేట, పల్లేపల్లి, ముత్తుకూరు, మనుబోలు, కనుపూరు - అను 8 ఫిర్కాలు విభజింపబడినవి.

అందులో మనుబోలు, ముణుముడి అనేవి క్రొత్తఫిర్కాలు.

మనుబోలు ఫిర్కా గ్రామాలు

1. బండేపల్లి, 2. చెరుకుమూడి, 3. మడనూరు, 4. ముద్దుమూడి, 5. పర్లపాడు, 6. అక్కంపేట, 7. కురిచెర్లపాడు, 8. గుర్విందపూడి 9. కుడితిపల్లి, 10. అనుపల్లిపాడు, 11. వెంకపపాళెం, 12. మనుబోలు, 13. కాకితాలపూరు, 14. పిడూరు, 15. పిడూరుపాళెం, 16. బద్దివోలు, 17. కొలనుకుదురు, 18. కట్టుపల్లి.

ముణుముడి ఫిర్కా గ్రామాలు

1. గొల్లకందుకూరు, 2. వెల్లంటి, 3. సౌత్ మోపూరు, 4. దేవరపాళెం, 5. ముణుముడి, 6. కందమూరు, 7. పజ్జూరు, 8. వెంగళ్ళపాళెం, 9. ఉప్పుటూరు, 10. మన్నవరప్పాడు, 11. మట్లేంపాడు, 12. ఆమంచర్ల, 13. ఓగూరుపాడు, 14. ఆక్కచెరువుపాడు.

• • •

కావూరుతాలూకా

కావూరుతాలూకాలో ఆదవంగా ఒక్క చాకణం ఫిర్కామాత్రమే ఏర్పాటుచేయబడినది. అందలి గ్రామాలివి:-

1. చాకణం, 2. సుంకేచెర్ల, 3. పెరుమాళ్లపాడు, 4. చీకవోలు, 5. కొమ్మిపూడి, 6. పోతేగుంట, 7. దుగ్గుంట, 8. కృష్ణారెడ్డిపల్లి, 9. ముంగలవెంకటాపురం, 10. మునగపాడు, 11. తోచం, 12. కోమటిగుంట రాజపాళెం, 13. వాయునిపల్లి, 14. ఓబపల్లి, 15. పూట్లపాళెం, 16. ఆదివ్వన్నపు వారాయుని కట్టుబడి, 17. తుమలకండ్రిగ, 18. పుట్లగుంట రాజపాళెం.

సూళ్ళూరుపేట తాలూకా

సూళ్ళూరుపేట తాలూకాను, శ్రీహరికోట, తడ, నూళ్ళూరు, కోటపోలూరు, దొరవారిసత్రం, మల్లాం, పాయదుపేట, అని వీడు ఫిర్కాలక్రింద విభజించారు. అందులో శ్రీహరికోట తప్ప మిగతా ఫిర్కాలన్నీ కొత్తగా ఏర్పాటు చేయబడినట్టివే. ఆ ఫిర్కాల గ్రామాలు తర్వాత అందజేస్తాము.

ఇప్పటివరకు పెద్ద దుమ్మ తాలూకాలను గురించిన ఫిర్కాల మార్పులనుగురించి తెలియజేసాము. వచ్చేవారం పెన్న పులుత్తర తాలూకాలు, ఉదయగిరి, కావలి, కందుకూరు, కనిగిరి తాలూకాలలోని ఫిర్కాల మార్పులనుగురించి వ్రాస్తాము.

—సం. జ. ప్ర.

వ్యాఖ్యలు-వార్తలు

(3-వ పేజీకొరవ)

చవ దూరదృష్టి యీ పనుష్యాపరిష్కారానికి అవసరంగావుంటుంది.

*

ఇదేమి పాడుపు?

ప్రణాళికా విజయానికి, ఆదర్శంగా వుండుటకు, పాడుపు వుద్యమాన్ని స్వయంగా ప్రారంభించారు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ. రాష్ట్ర పతి కొంతతీరం తిక్కించుకున్నారు; ప్రధానమంత్రి, తక్కిన కేంద్రమంత్రులు తమ వేతనాలలో కొంతకోతకు పిద్దపడ్డారు; కొన్ని రాష్ట్రాల మంత్రులూ చాపిరి మార్గాన్ని అనుసరించారు; చెదురుగా కొందరు పార్లమెంటుసభ్యులు, కొందరు శాసన సభ్యులుకూడా జీతాలు తిక్కించుకుంటామని ప్రకటించారు. కడపు చెంగుదూరులో ఒక బస్ కండక్టరుగూడా యీ త్యాగానికి తానూ సిద్ధమన్నారు! ఆంధ్రలో స్పీకరు ఆయ్యదేవరవారు, శాసనసభ్యుడు ఆలపాటి వారుగూడా మాదీ యీ త్రోవేవన్నారు. కాని వీటివల్ల ఆయ్యేదా? పాయ్యేదా? ఈ పాడుపువల్ల ప్రణాళికకు ఆర్థికంగా ఏమైనా సహాయం జరుగుతుందా? అంటే ఏమీలేదు. రాధ్యతలపదవిలోవుండి చెప్పగూడకపోయినా, పంజీవరెడ్డిగారు యిది నిరుపయోగమని ధైర్యంగా అన్నారు. ఒక బొంబయి వారపత్రిక ప్రకటించినట్లు రోజుకు 115 రూ. పాడుగతో విలాసవంతమైనదిలో భారత ఆర్థికమంత్రి మకాంచేస్తూ, ప్రజలను త్యాగం చెయ్యమనిచెప్పితే దానికి ఎంత వరకు విలువుంటుందో చూడండి. పైనుండి క్రిందివరకు అన్నిరంగాలలో, అన్ని వర్గాలకు పంబంధించి, అధికారయుతంగా యీ పాడుపు సాధించబడితేతేరెప్ప, లేకుంటే దీనివల్ల ఆశించిన ఫలితం వుండదు.

*

మరణశిక్ష రద్దు

కేంద్ర రాష్ట్రంలో ఒక కాంగ్రెసువాదిని హత్య జేశాడనే నేరానికి వామపక్ష కమ్యూనిస్టుకు మరణదండన విధించబడింది. కనికరించమని రాష్ట్రపతికి అప్పీలు చేసుకుంటే అప్పుడు అది నిరాకరించబడింది. ఇంతలో ఆరాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వమేర్పడడం, వారు తిరుగా పిళ్లై పార్టీతో కాపాడుటకు ప్రయత్నించడం, రాష్ట్రపతి పునఃపరిశీలనకు విజ్ఞప్తిచేయడం, రాష్ట్రపతి మరణదండనను యావజ్జీవ శిక్షగా మార్చడం జరిగింది. రాజ్యాంగం ఏమి నిర్దేశిస్తున్నదో, చట్టం ఏమిచెప్తున్నదోగాని, ఒకపార్టి నిరాకరించినదానని, తిరుగా ఆమోదించడం యుక్తమా? యిది మంచి పాంప్రదాయమేనా? యిదివరకు యిలాంటి పాంప్రదాయం మనదేశంలోవున్నదా? అను విషయం ఆలోచించదగింది. కేవు ఆ రాష్ట్రంలో మరొక పార్టీ ప్రభుత్వమెంచ్చి, దీనికి భిన్నంగా నిర్ణయం చేస్తే, అప్పుడు తిరుగా రాష్ట్రపతి నిర్ణయంలో మార్పుంటుందా? అనే ప్రశ్నకూడా వుదయిస్తుంది. మరణశిక్ష వాంఛనీయంకాదు అనే అభిప్రాయం చాలమందిది. రాజకీయమైన దారుణ నేరాలకు విధించబడే శిక్షలు యింతతేలికగా చూడబడడం మాత్రం అభిలషణీయంగాదు.

శ్రీమద్రామాయణం

(శ్రీ.వ. శేషగిరిరావు)

నా కుమారుడగు భరతునికి పట్టాభిషేకము చేయుట; రెండవది నీవు ఈ దినమే అయోధ్యను విడిచి దండకారణ్యమున పదునాలుగు సంవత్సరములు వనవాసము చేయుట. నీ ప్రతిజ్ఞను, నీ తండ్రి ప్రతిజ్ఞను, పెద్దలు [illegible] భారమంతయు ఇప్పుడు నీపైనున్నది. సత్య ధర్మములను నిలబెట్టుము, రామా! నా మాట వినుము, ఇక ఎట్టి కాలయాపన లేక నీ అభిషేక సంభారములతో భరతునికి నిర్ణయింపబడిన మహాముహూర్తకాలమున పట్టాభిషేకము జరిపింపుమని ఆజ్ఞాపింపుము. నీవు వెంటనే జటాజినములు ధరించి వనవాసమునకు బయలుదేరుము, నీ అంగీకారమును తెలిపి మీ తండ్రిగారి హృదయభారమును తగ్గించి ధర్మమార్గమున తరింపజేయుము. ఇది నీకు శాశ్వతకీర్తిని తెచ్చును." అని నుడివెను.

దశరథుడు ఈ మాటలు విని మరింత దుఃఖముతో క్రుంగిపోయెను. కాని శ్రీరాముడు ఏమాత్రము చలింపలేదు. దుఃఖపడలేదు. కైకేయి కఠోరవాక్యములను లెక్కచేయక మందస్మితవదనుడై ఆమెతో, "అమ్మా! అంతమాత్రమేనా! అట్లే వెళ్ళెదను. నా తండ్రి ప్రమాణ ప్రకారము ఇప్పుడే జడలను దాల్చి, నారబట్టలు ధరించి వనవాసమునకు వెడలిపోయెదను. అమ్మా! నా సర్వస్వము భరతుని కొసంగుటకు నేను వెనుకాడెదనా? ముఖ్యముగా అది నా తండ్రి ఆజ్ఞయైన నేను ఒక క్షణమైనను సందేహపడెదనా? సంతోషముగా నొసంగెదను. నా స్వభావము పూర్తిగా ఎఱిగిన నా తండ్రి కేడేల ఇట్టి అనుమానమునకు లోనైరి. వారే స్వయముగా నాతో "భరతుని పట్టాభిషేకము చేయ తలచియున్నాను." అని చెప్పకపోవుట నా హృదయమును దహించి వేయుచున్నది. నేను వారికి పుత్రుడను. వారి మాటను శిరసావహించుటకంటె నాకు మిన్నయైన ఘనత ఏది? నా తండ్రి నన్ను చూడక తలవంచుకొని నాతో ప్రియముగా మాటలాడక పోవుటను నేను భరింపలేకున్నాను. నాయనగారి ఆజ్ఞను మీరు చెప్పియున్నారు గనుక నేనెట్టి తిరస్కారము చేయక వెంటనే అడవులకు వెళ్లిపోయెదను. తండ్రిగారికి కన్నీరు మున్నీరై కారుచున్నది. ఊరడింపవలసిన బాధ్యత నీపైనే యున్నది. తల్లీ! భరతుని తాతగారింటినుండి తోడ్కొని వచ్చుటకు శీఘ్రమే దూతలను పంపవలయును" అని అగ్నిహోత్రుని వంటి తేజోమూర్తియై పలికెను.

శ్రీరాముని మాటలకు కైకేయి సంతోషపడి, రాముని వెంటనే కానలకంపవలెనని తలచి "రామా! భరతుని నేనిప్పుడే దూతల నంపి పిలిపించెదను. నీవు అరణ్యవాసమున కంగీకరించితివి కాన జాగుచేయక వెడలి పొమ్ము. భరతుని కొఱకు వేచియుండ పనిలేదు. రాజుగారు లజ్జాపూరితులై నీకు చెప్పలేకున్నారు. నీవు అరణ్యమునకు పయనమై వెళ్లువఱకు స్నానపానాదులు గావింపరు. కనుక త్వరపడుము" అని తొందరపెట్టెను. అంత రాముడు ఆమెతో "అమ్మా! నీవు నా మనస్సును తెలుసుకొనలేకున్నావు. తండ్రిగారి ఆజ్ఞ పరిపాలనకంటె నాకు మించిన పరమానందము మఱియొకటిలేదు. భరతుడు రాజ్యభారమును వహించి, వృద్ధుడైన తండ్రిగారికి సేవ చేయుచున్న అదే నాకు పరమానందము" అని నిశ్చయముగా పలికెను. దశరథమహారాజు ఈ పలుకులను విని [illegible] దుఃఖమును అణచుకొనలేక ఒక్క-

పెట్టున బిగ్గరగా ఏడ్చెను. కైకేయి త్వర పెట్టుటవలన శ్రీరాముడు తండ్రికి, పినతల్లికి పాదాభివందనము గావించి మందిరమునుండి బయల్వెడలెను.

లక్ష్మణుడు ద్వారమున నిలువబడి జరిగిన సంగతినంతయు విని మహాక్రుద్ధుడై మండిపడుచు అన్నగారిని అనుసరించెను. మార్గమున శ్రీరాముడు అభిషేకమునకై గొనితెచ్చిన పవిత్రజలముల గాంచకయే వానికి ప్రదక్షిణము గావించి నడచి వెడలిపోయెను. అతని గంభీరమైన మనోవృత్తి చలింపక శ్వేతచ్ఛత్రమును ఇతర రాజమర్యాదలను విసర్జించి, తన తల్లి కౌసల్యాదేవికి స్వయముగా ఈ వార్త తెలియజేసి ఆమె ఆశీర్వచనములందుకొని కానలకు పోవలయునని ఆలోచనతో ఆమె అంతఃపురమునకు చనెను. రాజప్రాసాదము కడ చేరిన ప్రజలు శ్రీరామునిలో ఎట్టి వికారమును కనిపెట్టలేకపోయిరి. శరత్కాలచంద్రుని సమానకాంతులవలె శ్రీరాముని స్వాభావిక సంతోషము మోమున ఉట్టిపడుచు కనిపించెను. ధీరుడై మనోహరముగా అచ్చటి ప్రజలను పలకరించుచు నడిచెను. లక్ష్మణుడుకూడ మిట్టిదుఃఖమును ప్రజలకు కనబడ చేయక అన్నగారి ననుసరించెను. వారిరువురు కౌసల్యాదేవి మందిరము చేరిరి.

(సశేషము)

గ్రంథ సమీక్ష

శ్రీరాముని చరిత్ర

శ్రీ కొలకుల నారాయణరావు
బి.ఏ., బి. యల్., యఫ్. ఆర్. ఈ. యస్,
(లండన్)

వాల్మీకి ప్రోక్తమైన రామాయణము ఆదికావ్యమే గాక మహాకావ్యముగూడ. అందలి కథయే తరువాతికాలమున కావ్యములుగ నాటకములుగా పలువురచే వివిధరీతుల చిత్రింపబడినది. పోతనామాత్య రచితమైన ఆంధ్రభాగవత నవమస్కంధములో రామాయణగాథ సంగ్రహముగ నూరు పద్యములలో చెప్పబడియున్నది. ఆ నూరుపద్యములకు టీకా తాత్పర్యములు రచించి మూలముతో కలిపి "శ్రీరాముని చరిత్ర" అను పేరుతో ప్రత్యేకముగ ప్రకటించినారు శ్రీ నారాయణరావు గారు. తాత్పర్యరచన మూలములోని సంగ్రహగాథను విపులీకరించుచు, సరళమైన శైలిలో సాగుచు, మూలముతో పనిలేకయే గద్యరూపమైన రామాయణముగా నున్నది.

నారాయణరావు గారు కూర్చిన "శ్రీరాముని చరిత్ర" భాగవతాంతర్గాథలైన గజేంద్ర మోక్షణము, రుక్మిణీకళ్యాణమువలె విద్యార్థిలోకమునకు పఠనీయమై యుండదగినదేగాక, మూలములో సంక్షేపింపబడిన కథాంశములు తాత్పర్యములో విపులీకరింపబడుటచే సంగ్రహరూపమైన రామాయణముగ ప్రశంసనీయము కాగలదు.

అతివిస్తారమైన రామాయణగాథను పద్యరూపమున సంగ్రహించి పోతన ధన్యుడైనాడు. అలంకారచమత్కారభూయిష్ఠమైన పోతనార్యుని పద్యరచనను సరళము సులభమునైన గద్యములో చిత్రించి నారాయణరావు మాన్యుడైనాడు. పీఠికాముఖమున రామాయణ రచననుగూర్చి వివరించిన పరామర్శనము వీరి బహుగ్రంథావలోకనమునకు నిదర్శనమును నిష్పక్షపాతము. మహాకావ్యములలో ప్రత్యేకముగ సమకూర్చి ప్రకటించిన సంక్షిప్తగాథలెన్నియో కలవు. నాటకీయమైన అట్టి ప్రయత్నములో నారాయణరావు కృషి ఆదర్శమై వెలయుగాక!

—సాహిత్యపరిశీలకుడు.

మనలో మాట

శ్రీ పులుగుండ్ల రామకృష్ణయ్య

పంచాయతీలెందుకు?
పల్లెల్లో పార్టీలు తెచ్చేందుకా!
పార్టీలకంతంట
పంచాయతీ ఎలక్షన్లేతంటాంట.

పల్లెలకు పనికొచ్చేమండల
ప్రసిడెంటుకేంతెలుసంట.
పంచాయతిపార్టీలు
పార్లమెంటుదాక
ప్రసిడెంటు ఎన్నికదాక
జిరాఫీమెడవలెసాగి
ఈ ఘోరప్రమాదం
నెహ్రూగారి సవ్యసిద్ధాంతాల్ని
నులితీగెల్లొసాగే దేశసమైక్యతను
నులిపెస్తుందది, నమిలేస్తుందది
మోటుబారి నిలిచింది
మొండిముకాపార్టీతత్వం.

పంచాయితీడబ్బును
బ్లాకుడెవలప్‌మెంటోళ్లు
వాళ్లలెక్కకొచ్చే పద్దులాయేస్తే
పోయిందేపిడని ప్రసిడెంటు అనుకొంటె
ఊళ్లోకలిగిన మేలేంది?
ఓట్లిచ్చిన పాటకజనానికి
ఒట్టిచేతి మూరలేనాంట!
లేకుంటె ఎదుటిపార్టీచేత
తిట్లేనా కొట్లేనా
నేననేదేందంటా?
పంచాయతీల
పెరికాడబారేసి
పన్నులేసి వసూలుజేసిన పయికాన్ని
పంచాయితీపాలనకు కాకుండ
కాటెజిఇండస్ట్రీను కలగజేస్తే
కలగద్ది కిడుకంటె మేలంట!

ఊళ్ళో ఇరుగుపొరుగు
ఇమళపడి ఉంటావంట
అబ్బా కొడుకులు
మొగుడు పెళ్ళాం
కలసిమెలసి
నిచ్చాపంగా ఉంటావంట

ముందరేరు దున్నే సేద్దగాడికి
మందలెక్కని మొద్దుగొడ్లతో
సేద్దంసాగేదేంది?
దుక్కిపడేదేంది?

మనలోమాట
ఎవరితో అనొద్దులే
అయినా ఆడగతాతాలు
రాజాజితాతను.

శివారెడ్డి పద్యాలు

హోథి ఆగమనము

నిన్న మొన్న హోథి వెల్లూరువచ్చాడె
మీరు వెళ్ళిచూచినార లేదె?
హోటలైతినడకొ ఉద్యోగ్యాన్ని నాకేంది
పోకపోయినహోటె పోయినహోటె.

హోథిగారి గొరవార్థమ్ము బ్యాంకులో
విందుజరిగె చాలమంది యెటుకు
వచ్చిజరు వార్ని వర్ణింపతరమా శ్రీ
పలురకాల కడ్డిపదములు వరయు.

అర్ధరాత్రి తిండి, కైటమ్ము బహుకొద్ది
దిక్కుపోయినవరలు, బక్కబాంగ్రి
పుష్ప కాయగూర్లు మూయ్యిసివరిలాను
దొమునకలేని డిన్నరందుకండి?

మాకటార్విందెల్లె, కోపూరు కైతాంగ
మంతులేదు, ఏ. సి. హాజరౌల,
కొలువునీర పరిగతలహాగ బెజవాడ
క్రొత్త రకపు పిల్లకొడుకులాగ.

క్రిందమైన పన్నుగుండి ఆకారము,
మత్స్యలావు, పొడుగుమాని చూడ
ఎదుపా? నలుపా? రాత్రి యేమంత తెలిలేదు
బుర్రిఖాలి "హోథి" బుర్రగడ్డ.

ఇరిగేషనుమంత్రివరా
సరిగా జాల్లేదు వింటుంటన్నా. లే
నరసింగరావా? కైతే
సరపాలేదింక కొంతపని జరిగొచ్చును.

కాల్చికాల్చటంచు, కమ్మారుకాల్చటంచు
సోమశిలయటంచు చుట్టుమాగి
గంటసేపుపైగ గర్జలు పెట్టాడు
హోథి మంచివాడు యన్నివినిరి.

నందికొండవద్దు, నాగార్జునమువద్దు
కావలొద్దు, పీడ కిష్ణరొద్దు
ధాన్యమెక్కువైతె ధరదెబ్బదింటుంది
రైతులార! రచ్చరాపిడేల?

* * *

దర్శి ఎం. ఎల్. ఎ.

దర్శి రమణారెడ్డి దండుగ్గ 'కిల్లి' స్తె
కైపు నెత్తికెక్కె! కక్కువచ్చె!
తినక తినకతింటె తిక్కెక్కెత్తకేముంది?
క్రొత్తపరిచయమ్ము కొంపదీసె.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వృష్టి

ఆషాఢ కృష్ణపక్షమున క్షేత్రానుకూల సువృష్టియుండును.

పుష్యమికార్తె

జూలై 19 తేది శుక్రవారం రాత్రి గం. 2–40 నిముషములకు పుష్యమికార్తె ప్రవేశం, ఆర్ద్ర జలరాశి, కప్పవాహనం; అతివృష్టి.

జూలైతిథులు

13 శని	విదియ	తె 5–29 గం. వ.
14 ఆది	తదియ	పూర్తి
15 సోమ	తదియ	ఉ 6–58 గం. వ.
16 మంగళ	చవితి	ఉ 9–28 గం. వ.
17 బుధ	పంచమి	మ 11–28 గం. వ.
18 గురు	షష్ఠి	మ 1–15 గం. వ.
19 శుక్ర	సప్తమి	మ 2–40 గం. వ.

సోషలిస్టు పార్టీలు ఏకమౌతవా?

కొంతకాలంక్రితం చీలిన సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీలు తిరిగా ఏకమయ్యే సూచనలు కనుపిస్తున్నవి. జయప్రకాష్ నారాయణ్, డాక్టరు లోహియా త్వరలో కలుసుకోబోతున్నారు.

'పుళింద సుందరి' కావ్య ప్రకాశనోత్సవము

విమర్శకవతంసులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారివలన సారస్వత మహాసభ యందు అసామాన్య కవితాప్రశంసాభివందనములు వందినవారును, 'కురంగీకిరాత' కావ్య కర్తలు నగు శ్రీ వేపకొమ్మ ఆదిశేషయ్యగారు రచించిన పుళిందసుందరీ కావ్యమునకు జరిగిన ప్రకాశనోత్సవము, ఇటీవల నెల్లూరులో జరిగిన సారస్వత సమావేశములలో విశిష్టమైనది. సత్కావ్య రచనము, అందును ప్రౌఢశైలిలో నిర్వహించుట, మిక్కిలి యరుదుగానున్న యీరోజులలో శ్రీ ఆదిశేషయ్యగారు ప్రబంధమర్యాదలతో ప్రౌఢశైలిలో కావ్యమును నిర్వహించుటయు, అందలి గుణవిశేషములను గుర్తించి రసజ్ఞులు, వదాన్యశేఖరులునగు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు ఆదరపూర్వకముగా దానిని ముద్రితమొనర్చి కవిపండిత సదస్సున సమకూర్చి కవిని సమ్మానించుటయు మిక్కిలి సంతోషకరము.



శ్రీ వేపకొమ్మ ఆదిశేషయ్య

శ్రీ పోలూరు హనుమజ్జానకిరామ శర్మ

30-6-1957 నేడు ఆదివారము సాయంకాలము జమీన్ రైతు పత్రికా కార్యాలయమున కవిపండిత సమావేశము జరుపబడినది. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు సదస్యులకు స్వాగతము పల్కి, అధ్యక్షత వహింపవలసియుండిన గౌతమీకోకిల శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారు అనారోగ్య కారణమున సభకు రాజాలకపోవుటచే, నెల్లూరులో సుప్రసిద్ధ న్యాయవాదులు, పరసువి, సాహితీ రత్నాది బిరుదాంకితులు నగు శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారిని అధ్యక్షత వహింపవలసినదనియు, శ్రీ ఆదిశేషయ్యగారిని కవిస్థానమును స్వీకరింపవలసినదనియు కోరిరి. వారిరువురు తమ స్థానముల నలంకరించిన పిమ్మట శ్రీరామిరెడ్డిగారు వారిని పుష్పమాలాభూషితులను గావించిరి. పిదప కుమారి బి. లక్ష్మీదేవిగారు మృదుమధుర గాత్రముతో ప్రార్థన సలిపిరి.

అధ్యక్షులు శ్రీ ఆదిశేషయ్యగారిని గూర్చి పరిస్తావించి, పుళిందసుందరీ కథను సంక్షేపముగా సలక్షణమైన భాషలో వివరించిరి. పిమ్మట శ్రీ ఆదిశేషయ్యగారు మృదుమధురముగా కొన్నిఘట్టములను కావ్యమునుండి పఠించిరి. తరువాత శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు కవి సమ్మానావశ్యకతను గూర్చి ప్రసంగించుచు, సంసార విషవృక్షమునకు కావ్యరసాస్వాదనము, సజ్జనసాంగత్యమును రెండును అమృతోపమానములైన ఫలములను నాలోక్తి నుద్ఘాటించి యెల్లరును యథాశక్తిగా కవులను సమ్మానించి ప్రోత్సహింపవలయునని చెప్పిరి. నెల్లూరుమండలము ప్రాచీనకాలమునుండియు తిక్కన, ఎఱ్ఱన మొదలగు మహాకవులవలనను, ఇటీవల శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు, శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారు మొదలైన వారివలనను ప్రసిద్ధినందినదని చెప్పిరి. ఎందరో రాజులు విస్మరింపబడుచుండగా మనుమసిద్ధిమాత్రము నాటినాటికి స్మరింపబడుచుండుట తిక్కనార్యునివలననే గదాయని యుద్ఘాటించుచు, రెడ్డిరాజులు ఎఱ్ఱనార్యుని ఎంత ప్రీతిపూర్వకముగా నాదరించిరో యను విషయమును వివరించుటకై వారి వంశములోని

> "నా తమ్ముండు ఘనుండు మల్లరథినీ
> నాగుండు నిన్నాతత
> శ్రీతోడ్తా సముపేతుఁ జేసి యెలమిం
> జేపట్టి మాకిచ్చుటన్......"

అనుపద్యము నుదాహరించి ప్రశంసించిరి. అట్టి మహాకవుల రచనములకు విలువ యింతయని చెప్పుటకు సాధ్యముకాదు కావున కవులను యథాశక్తిగా బహుమానించుటయే కర్తవ్యమని పల్కుచు నూతనవస్త్రాదులతో శ్రీ ఆదిశేషయ్యగారిని సన్మానించిరి. శ్రీ శేషయ్యగారును శ్రీ రామిరెడ్డిగారికి సముచితముగా కృతజ్ఞతను దెల్పుచు పద్యములను పఠించిరి. "కవితాపద్మవనీ చరన్మహితభృంగా! రామిరెడ్డీ!" అని శ్రీ ఆదిశేషయ్యగారు సంబోధించినంతనే సహృదయులగు సదస్యులెల్లరును సముల్లసితులై సస్మితులైరి.

పిదప సుప్రసిద్ధకవులు విమర్శకాగ్రేసరులు నగు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు కావ్యమునందలి గుణవిశేషములను గూర్చి ప్రసంగించిరి. ఈకవి తిక్కన, నాచన సోమన, తెనాలి రామకృష్ణకవి మొదలగు మహాకవుల పద్ధతిలో ప్రామాణికముగా, ప్రౌఢముగా నీకావ్యమును నిర్వహించెనని ప్రశంసించిరి. పుళిందసుందరిలోని యొక ప్రస్తరావృత్తము అముక్తమాల్యదలోని ప్రస్తరను దలపించుచున్నదని చెప్పిరి. ఈ కావ్యమున ప్రకృతి విశేషములు, వ్యాఘ్ర వర్ణనాదికములు నిసర్గరమణీయముగా నిర్వహింపబడినవనియు, ఇటీవల వెలువడిన కావ్యములలో నిది యసాధారణమైనదనియు ప్రశంసించిరి.

అనంతరము అధ్యక్షులు శ్రీ రామకృష్ణయ్యగారు కావ్యమునందలి హిమవత్పర్వత వర్ణనాదికములను, కొన్ని సంభాషణములను శ్రావ్యముగా వినిపించి వానిలోని యర్థ విశేషములను మిగులరమణీయముగా వివరించిరి. "దారు తరాగ్ర సాంద్రహిమ సంహతితో......" అను పద్యమున హిమవంతునకును పరమేశ్వరునకును వర్ణింపబడిన సామ్యమున గల క్రమాలంకార సహితమగు నుపమాలంకార రమణీయతను వివరించునపుడును; చంద్రిక మీరమల్లుని వలపుపలుకులకు సమాధానముచెప్పు సందర్భమున.

> కం॥ కల వీ వలిమల చలువను
> వలపుం దేనియలు చిల్క పలుకినముల ని
> న్నలరించు కొన్ని జాలమట
> తెలియము సంకేతగేహ కట
> బుళింద మిళిందా॥

అను పద్యమున గల పదముల కూర్పు నేర్పును, వ్యంగ్యార్థ వైభవమును వివరించునప్పుడును సదస్యులెల్లరును ఆమోదతరంగితాంతరంగులైరి. వీరమల్లుని ప్రసంగమును భిల్లవల్లభుడు ప్రశంసించుచు చెప్పినమాటలలో కవి తన గరిమ కౌశలమును వ్యక్తము చేసెను అని చెప్పుచు శ్రీ రామకృష్ణయ్యగారు దానిని కడు విపులముగ ప్రకటము గావించిరి.

> కం॥ అతివిపుల విషయము మలఁతి గు
> లఁతిపలుకులఁ గిరితలామలకముగ నిటుల
> ద్యుతిగతిఁ దెలిపిన నీవా
> కృతులిత మతిమత్త్వగతిమ శక్యమె
> సౌగతా.

అను పద్యము నధ్యక్షులు చదివి వివరించునప్పుడు సభ్యులు మైతము బహుతూహలాద్భుతముగ కవిని గమనించి సంతసించిరి.

సభాకార్యక్రమము ముగిసినపిమ్మట శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు కవి పండిత సదస్యుల కెల్లరకును వందన సమర్పణము గావించుచు శ్రీ ఆదిశేషయ్యగారి కవితావిశేషములను మిగుల నభినందించిరి. వారి యందు ఇట్టి కవితావిశేషములను నేటికి గ్రహింప గల్గితిమని సంతోషమును వెలిబుచ్చిరి. చాలామంది యందు కేశములు నెల్లబడుటతో కవితావేశము మైతము చల్లబడుచుండుట పరిపాటియై యుండగా శ్రీ ఆదిశేషయ్యగారియందు కాలము గడచినకొలదియు కవిత్వము ప్రౌఢత్వము నందుచుండుట అదృష్టవిశేషమని యుగ్గడించిరి. ఇట్టి మధుర కావ్యము నుత్పాదించిన యీ వేపకొమ్మసాధారణమైనదికాక చక్కెరముడిలో వేసెతో వర్ధిల్ల నదియై యుండవలయునని చమత్కరించిరి. ఇట్టి వదాన్యశేఖరులగు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు ఇతోధికముగా కవులను సమ్మానించుచు కావ్యములను ప్రకాశింప చేయవలయునని యాశించుచు, నెల్లూరుమండలమున ప్రశస్తమైన గేయకవిత ప్రచారమున గలదనియు దానినంతయు సేకరించి ప్రకటించుట ఆవశ్యకమనియు చెప్పిరి. సభ్యుల సంతోషమందహాసములతో సభ జయప్రదముగా ముగిసినది. సదస్యుల కెల్లరకును ఫలపుష్పచందన సత్కారముల నొసంగి కావ్యప్రకాశనోత్సవమును వసంతోత్సవముగా నిర్వహించిన శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు, వారి యనుచరులు ఎల్లరును ప్రశంసాపాత్రులైరి.

కావలి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 63 of 1956.

మెట్టు సుబ్బారెడ్డి - పెటిషనరు-పిటీషనరు.

చిత్తలూరు యానాదిరెడ్డి —రెస్పాండెంటు.

పెదపుత్తేడు పంచాయతీబోర్డులో మెంబరు షిప్పుకు వుండుటకు రెస్పాండెంటు అర్హుడు కాదని, అనర్హుడని డిక్లేర్ చేయుమనికోరి పిటీషనరు పిటీషన్ దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తం 17-7-57 తేదికి వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదాలోపల రెస్పాండెంటుకుగల ఆక్షేపణలు తెల్పుకోవలెను.

—పమిడిముక్కల సత్యనారాయణ, బి.ఎల్. అడ్వొకేటు.

జమీన్ రైతు చందా

సంవత్సరంచందా	6-8-0
అర్ధ సంవత్సరానికి	3-8-0
విడి ప్రతి	13 నయాపైసలు

జామీను అప్పుపత్రాలు

* * *

సహకార సంఘాల వుపయోగించే జామీను అప్పుపత్రాలు మావద్ద దొరకును.

* * *

సహకార సంఘాలకు కావలసిన రిజిస్టర్లుగాని - ఫారములుగాని - చెక్కు బుక్కులుగాని చేసి యివ్వగలము.

జమీన్ రైతు ప్రెస్, నెల్లూరు

సమస్త శారీరక మానసిక

దీర్ఘరోగాలకు

శ్రీ సుధాస్ హోమియో వైద్యమ్

డా॥ కె. బి. లింగమ్

16/65, అర్తిల్లో అగ్రహారం - నెల్లూరు

స్టౌబీడి

*

వ్యాపార లక్కుల అనుభవము గల గుమాస్తాలు కావలెను.

వివరాలకు:

మ. ము. హుసేన్,

స్టౌబీడి — నెల్లూరు

40 సం. అనుభవము

టి.వి.రెడ్డి & కో. (రిజిష్టర్డు)

పసిరికలు -

- కామెర్లు

భయపడ పనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట — నెల్లూరు.

పక్షవాతానికి

PARALYSISCURE (Regd.)

(Trade Mark No. 154754)

మా మందు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తి చేస్తుంది. దినములు పదవలదు. వారంనుంచు 8-12-0

డాక్టరు బొమ్మా జితేంద్ర

నెల్లూరు

అన్నిరకాల పుస్తకాలు పైపనరి మావద్ద దొరకును.

శ్రీ వాణీ బుక్ డిపో

పబ్లిషర్సు - బుక్ సెల్లర్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు

గూడూరు వార్తలు

* * * మా విలేకరి * * *

బస్సుతో లారీ ఢీకొన్నది
లారీడ్రైవర్ మరణం

ఈ నెల 6 తేది ఉదయం గూడూరుకు దక్షిణంగా షుమారు 7 మైళ్ళ దూరంలో భూధనం గ్రామానికి సమీపంగా వట్రగుంట "జి.యన్.టి రోడ్ వంపు"లో, నెల్లూరు నుంచి కాళహస్తికి వెళ్ళే A. P. C. 1125 నెంబరు బస్సుతో, నెల్లూరునుండి బెల్లపు బస్తాల బరువుతో ఒంగోలుకు పోతూ వుండిన M. D. J. 2332 నెంబరు లారీ ఢీకొన్నది. లారీ, బస్సుయింజనులు పూర్తిగా దెబ్బ తిన్నవి. లారీ ముందు సీటులో కూర్చునివుండినవున్నరు – డ్రైవర్ షేక్ బాబుజాన్, పన్నా రెడ్డి బాలకృష్ణారెడ్డి, ఇసనాక ఆదెప రెడ్డిగార్లకు ప్రమాదమైనగాయాలు; బస్సు లోని మరో ఐదుగురు ప్రయాణీకులు – జంపన శ్రీరాములు, షేక్ బాబుసాహెబ్, దువ్వూరు బలరామరెడ్డి, షేక్ కాలేషా, షేక్ సిలారుసాహెబుగార్లకు బలమైన గాయాలు; వేరొక నల్గురు ప్రయాణీకులకు చిన్న చిన్న దెబ్బలు తగిలినవి. బస్సుడ్రైవరు మాత్రం తప్పించుకోగలిగాడు. క్షతగాత్రులందరు గూడూరు ఆసుపత్రిలో చేర్చబడి శ్రద్ధగా చికిత్సగావించబడుతున్నారు. గూడూరు డి. వై. యస్. పి; రామకోటారెడ్డి, సర్కిల్, రూరల్ సబ్ ఇన్స్పెక్టరు ప్రమాద స్థలానికివెళ్ళి విచారణచేశారు, ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

లారీ డ్రయివరు షేక్ బాబుజాన్‌కు పొత్తికడుపులో తొడలో బలమైనగాయాలు తగిలి అతనిపరిస్థితి ప్రాణాపాయకరంగా కనుపించగా, 7 తేదీన అంబులెన్సు కారును తెప్పించి అతనిని నెల్లూరు పెద్దాసుపత్రికి పంపగా 9 తేది సా. 5 గంటలకు మరణించినట్లు తెలుస్తున్నది.

* * *

గోగినేనిపురంవద్ద బస్సు ప్రమాదం

6 తేది పగలు గూడూరుకు పడమరగా, గోగినేని పురమునకు సమీపంలో రోడ్డుమీద రెండెడ్లబండ్లు ఆరు గూడూరుకు వస్తుండగా, వెంకటగిరినుండి గూడూరుకు వస్తుండిన భారతీ బస్సుసర్వీస్ వారి నెం. 1379 రు. బస్సుప్రక్కన్నేవస్తూ నాల్గవబండిని దాటే సమయంలో ఎద్దులు బెదిరిన కారణంగా బస్సువెనక ఫుట్ బోర్డు ప్రక్కన కూర్చొనియుండిన బస్సుకండక్టరు ఏటూరు రామిరెడ్డికిబండి కాడితగిలి ఎగిరి క్రిందపడిపోయాడు. ముఖం మీద, పుర్రెమీద ప్రమాదమైన గాయాలు తగిలినవి. ఒక ఎద్దుకుకూడ బలమైన గాయాలు తగిలినవట. కండక్టరు గూడూరు ఆసుపత్రిలో చేర్చబడి చికిత్స పొందుతున్నాడు.

* * *

నెల్లటూరులో పాలకేంద్రం

గూడూరు తాలూకా నెల్లటూరు గ్రామంలో, భారత శిశుసంక్షేమసంఘం ఆంధ్రప్రదేశ్ శాఖవారి ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన పాలకేంద్రానికి, యీ నెల 7 తేదిన నెల్లూరు డి. యస్. పి. శ్రీ ఆనందరామ్‌గారి సతీమణి శ్రీమతి విమలా ఆనందరామ్‌గారు ప్రారంభోత్సవం చేశారు. నాటిసభకు గూడూరు మహిళాసమాజం అధ్యక్షురాలు శ్రీమతి సి. వెంకటకృష్ణమాంబగారు అధ్యక్షత వహించారు. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులుగారు మాట్లాడారు. మంగళాపురి పంచాయితీ అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణయ్య వందనసమర్పణం చేశారు.

* * *

గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ

గూడూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం యీ నెల 9 తేదీన శ్రీ జక్కం రెడ్డి జయరామరెడ్డిగారధ్యక్షతన సమావేశమై, గూడూరు తాలూకాలోని గ్రామాధికారులు, గ్రామ నా కరణం 15–7–57 తేదినుండి జరుగబోవు జమాబందికి హాజరుకారాదనీ, జులై నెలాఖరులో రాజీనామాలను జిల్లా సంఘముద్వారా రాష్ట్రసంఘానికి పంపవలసినట్లును, శిస్తువసూలు మానివేయవలసినట్లును, ప్రజలకు సంబంధించిన పనులుమాత్రం నిరాటంకంగా జరుపవలసినట్లును, రెండు నెలల జీతాన్ని తక్షణం బట్వాడా చేయాలనీ తీర్మానించారు.

పన్నులులేని బడ్జెటు
(3 వ పేజీకొరవ)

నాటికి రూ. 12 కోట్ల 40 లక్షల అధికాదాయం వచ్చినా మనరాష్ట్ర ఆర్థికవ్యవస్థ తారుమారుగానే వుంటున్నది.

ఈ సందర్భంలో, తెలంగాణా ఆర్థికంగా స్వయంపోషకమని కొందరికిగల అభిప్రాయాలు నిజంకావని ఆర్థికమంత్రి అన్నారు. తెలంగాణా ప్రాంతంలో యీ ఏడాది ఆదాయం 20 కోట్ల 93 లక్షలుకాగా, ఖర్చు 23 కోట్ల 98 లక్షలనీ, రు. 3 కోట్ల 5 లక్షలు లోటు తేలిందని వెల్లడించారు.

ఋణభారం

మనప్రభుత్వ ఋణభారం ఏ యేటికాయేడు, కొండంతలుగా పెరిగిపోతున్నది. 1–4–1957 తేది నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఋణభారం రు. 142 కోట్లు. ఈ ఋణంమీద యీ ఏడాది రు. 5 కోట్ల 21 లక్షలు వడ్డీ చెల్లించవలసి వస్తున్నదంటే యీ ఋణబాధయొక్క తీవ్రతను అర్థంచేసుకోవచ్చు. ఇదంతా ప్రజలదగ్గర చేసిన ఋణం. రాష్ట్రప్రభుత్వాలు ప్రజలవద్దనుండి ప్రత్యేక ఋణాలను తీసుకొనేందుకు కేంద్రప్రభుత్వం ఆమోదించనందున, ఈసారి క్రొత్తఋణములను చేటినీ మనప్రభుత్వం తీసుకొనే అవకాశంలేదు. దీనికితోడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజర్వుబ్యాంకుకు పన్నెండుకోట్లకు పైగా బాకీపడివుంది. ఇండియా ప్రభుత్వంగాని రిజర్వుబ్యాంకుగాని మనకు ఆర్థికసహాయంచేసే పరిస్థితిలో లేవు. రిజర్వుబ్యాంకు ఇకమీదట ఓవర్ డ్రాఫ్ట్ ఇవ్వననటున్నది. అప్పు చేసికొని లేక క్రొత్తపన్నులు వేసికొని డబ్బు సంపాదించకపోతే కేంద్రం యిస్తామంటున్న సగం గ్రాంటుకూడ గాలికి ఎగిరిపోయ్యేటట్లున్నాయి. కావున యీ ఆర్థిక విపత్తునుండి, అప్పుల వారసత్వంనుండి బయటపడేందుకు మన శాసనసభ్యులు తీవ్రంగా ఆలోచించాలి.

పెట్టుబడి ఖాతానకూడా లోటు

రివెన్యూ ఖాతాకేకాకుండా, పెట్టుబడి ఖాతానకూడ ఎక్కువ లోటువుంది. మన రాష్ట్రంలో ద్వితీయ ప్రణాళిక అమలుకు రు. 175 కోట్లు కావలసివుంది. కాని రు. 90 కోట్లు మాత్రమే లభింపనున్నట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. మన రాష్ట్రానికి సంబంధించి యిప్పటికే ద్వితీయ ప్రణాళిక కుదించి వేయబడింది. దానినింకా తగ్గించడంగాని, అభివృద్ధి కార్యక్రమాలలో కొన్నింటిని విరమించడంగాని సమంజసంకాదు.

మనరాష్ట్ర ఆర్థికపరిస్థితి కొంత ఆందోళనకరంగావున్నా, విపత్కరంగా మాత్రంలేదు. ఆంధ్ర ప్రజలు, ప్రభుత్వం నిగ్రహంతో, కష్టపడి పనిచేస్తే మన ఆర్థిక పరిస్థితి బాగుపడేందుకు ఎన్నో అవకాశాలున్నవి. అభివృద్ధి ప్రణాళికలమీద ఖర్చుచేయడమే, మన ప్రభుత్వ ఋణభారానికి ముఖ్యకారణం. మన ప్రాజెక్టులు పూర్తయి, వాటిక్రింద భూముల మీద అభివృద్ధిపన్నులద్వారా, విద్యుచ్ఛక్తి నుండి రాబడివల్ల మన ఆదాయం ముమ్మందు వృద్ధిఅయ్యే అవకాశాలున్నందున ఆంధ్రప్రదేశ్ ఆర్థికపరిస్థితి, భవిష్యత్తులో ఆశాజనకంగా వుండగలదనుటలో ఎట్టి సందేహం లేదు.

మనస్సువుంటే మార్గాలున్నవి

కాని ప్రస్తుత కష్టాలను అధిగమించి గట్టెక్కుటకు, క్రొత్తపన్నుల విధింపే మార్గాంతరం. తెలంగాణా, మద్రాసులతో పోల్చిచూస్తే ఆంధ్ర ప్రాంతంలో భూమిపన్ను చాల తక్కువ కావున ఆంధ్రజిల్లాలలో ల్యాండు రివెన్యూ హెచ్చింపుకు అవకాశమున్నది. మన పన్నుల విధానంలో మార్పు రావాల. అధిక స్తోమతవుండి భరించగలిగిన వారిపైన పన్నులు విధించడం, పేదలపై పన్నులభారం తగ్గించడం ప్రభుత్వ లక్ష్యంగా వుండాల. నీటి తీరువాను యింకా పెంచడం సమంజసంకాదేమో! ఇది సామాన్య రైతుల పై అదనపు భారం అవుతుంది. వ్యవసాయాదాయంపై క్రమానుగత పన్ను విధించవచ్చు. పన్నులు భరించగల్గిన పెద్ద భూకామందులు, వడ్డీ వ్యాపారస్తులు, పారిశ్రామిక యజమానులు, పెద్ద వ్యాపారస్తులమీద అదనపు పన్నులభారం మోపవచ్చు. ఆదాయపు పన్నులోను, ఆగారు ఎక్సైజు పన్నులోను మన రాష్ట్రానికి హెచ్చువాటా సంపాదించాల. వీటన్నిటికంటె ముఖ్యంగా దుబారాను, దుర్వినియోగాన్ని అరికట్టి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించవలసివుంది. ఇలా, మనస్సువుంటే మార్గాలు లేకపోలేదు.

రష్యానాయకుల బర్తరఫ్
(4-వ పేజీ కొరవ)

కాని వారు, కృశ్చేవ్‌వర్గంతో పోరాటం మాత్రం మానలేదు. పార్టీనిర్మాణంలోను, ప్రభుత్వ యంత్రాంగంలోను మార్పులురావాలని పట్టుబట్టారు, కృశ్చేవ్‌స్థానంలో మొలటోవ్ పార్టీకార్యదర్శిగాను, బుల్గానిన్‌కు బదులు మాలెంకోవ్ ప్రధానిగావాలని ప్లాను వేశారు. కాని యీ ప్రయత్నంలో వారు అపజయంపొందారు. రాజ్యాధికారంకోసం చేసిన ముఠాపోరాటంలో మొలటోవ్ – మాలెంకోవ్ – కగనోవిచ్ ముఠా బర్తరఫ్ కాబడింది. 1930 లో, 1937–38 లోను, తర్వాతజరిగిన ప్రక్షాళన వలె నేటి బర్తరఫ్‌కూడ రాజ్యాధికార ప్రాబల్యంకోసం జరిగే ముఠా పోరాటాల్లో భాగమేగాని, దీనిని చరమ ఘట్టం అనడానికి వీల్లేదు.

కొందరనుకున్నట్లు యీ మార్పుల ఫలితంగా సోవియట్ యూనియన్ ప్రజాస్వామ్యంవైపు మొగ్గుతుందనీ, అక్కడవ్యక్తిస్వాతంత్ర్యం ప్రసాదింపబడనుందనీ భావించడం మాత్రం పొరపాటు.

ఆస్తివివాద ప్రకటన

నెల్లూరుజిల్లా నెల్లూరుతాలూకా పరిగొండ గ్రామ కాపురస్థుడు వెంబులూరు రామయ్య, శ్రీమతి ఆర్కాటి రమణమ్మ వగైరాలు కలసి వ్యాపారముచేస్తూ కాపురముండిన పరిగొండలోని యిల్లు, అందులో జరుపుచుండిన చిల్లర అంగడి తనదిమాత్రమేనని యింటిని తాను గుమ్మడి సుబ్రహ్మణ్యంవద్ద కొనుగోలుచేసి యింటిలో వ్యాపారం జరుపుచుండినాను అని నెల్లూరు మునసబ్ కోర్టులో ఆర్కాటి రమణమ్మ వగైరాలమీద వెంబులూరు రామయ్య O. S. No. 99 of 54 దున దావా చేసినాడు. సదరు దావా ఆయనకు ప్రతికూలముకాగా జిల్లాకోర్టులో A. S. నెం 136/56 దున అపీలుచేయగా అదియున్ను త్రోసివేయబడినది. ఖర్చులకున్నూ వ్యాపారం తాలూకున్నూ డిక్రిప్రకారం ఆర్కాటి రమణమ్మ వగైరాలకు 5, 6 వేల రూపాయలు వరకు చెందవలసియున్నది.

పై రామయ్య పై కోర్టులో అపీలుచేసి కాలయాపన చేయుచు యీలోగా తనకుగల స్థిరాస్థిని అమ్మివేసి, రమణమ్మకు రేమియు చిక్కకుండా చేయవలయునని దురుద్దేశముతో ఇతరుల దుష్ప్రేరణతో పరాధీనము చేయదలచియుండినాడు. సదరు రామయ్య 6–7–1957 తేదిన చనిపోయినాడు. వారిభార్య పద్మావతమ్మ తనభర్త తాలూకు స్థిరచరాస్థిని పరాధీనము చేయదలచియున్నది. ఆ ఆస్థిని ఎవరైనా కొనినయెడల అట్లు కొన్నవారికి ఏ విధమైన హక్కులు సంక్రమించవు. పైగా కష్టనష్టములకు బాధ్యులయ్యెదరు.

—ఆర్కాటి రమణమ్మ.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

రాజమండ్రి D. M. C. O. S. 193 of 49
E. P. 296 of 56

జన్నమహంతి కోటేశ్వరమ్మ —వాది.
జన్నమహంతి శ్రీహరి వెంకటేశ్వరరావు వగైరా —ప్రతివాదులు.

యీ నెంబరు డిక్రీనిబట్టి 1. వ ప్రతివాది గారి జప్తుకాబడిన యిస్థిపారుభాగాల చరాస్తులకు పై కోర్టువారివల్ల వేలం పరతులు నిర్ణయించుటకుగాను 22–7–57 తేదికి వాయిదా వేయబడినది. గాన సదరుతేది పగలు 10 గంటలకు పై కోర్టుకు నీవు స్వయంగాగాని, వకీలుగారి ద్వారాగాని హాజరై నీకుగల ఆక్షేపణలు తెలియపరుచుకోవలయును.

—ఆరాధ్యుల వెంకటనరసింహారావు, వాదివకీలు . పెద్దాపురం.



Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot PowerPress, 170, Thipparajuvari St, Nellore.